ప్రజాశక్తి

శనివారం 27 మే 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

రాజధాని అమరావతి

అభివృద్ధి ఊసెత్తని సిఎం

- జనం భారీగా హాజరైనా సాదాసీదాగా ప్రసంగం
- సమస్యలను ప్రస్తావించని జిల్లా నేతలు
- వెంకటపాలెంలో ఎండతాకిడికి మహిళల విలవిల



ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

రాజధానిలో సిఎం జగన్ తొలిసారిగా నిర్వహించిన భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భారీగా ప్రజలను సమీకరించిన నేపథ్యంలో సిఎం పలు కీలక అంశాలపై మాట్లాడతారని వైసిపి నేతలు, జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు భావించారు. అందుకు భిన్నంగా సిఎం ప్రసంగం మాత్రం సాదాసీదాగా సాగింది. చంద్రబాబు కంటే నరకాసురుడే నయం అనే విమర్శలు తప్ప రాజకీయ పరమైన అంశాలను పెద్దగా ప్రస్తావించలేదు. అమరావతి అభివృద్ధి ప్రస్తావనా కరువైంది. రైతులకు సంబంధించిన అంశాల ఊసేలేదు. ఇళ్ల పట్టాల పంపిణీకి సంబంధించిన అంశాలు, ఇళ్ల కట్టిస్తే ఏర్పాటు చేసే మౌలిక సదుపాయాలు, మొత్తం 25 కాలనీల ఏర్పాటు తదితర అంశాలపై ఎక్కువగా మాట్లాడారు. రాజధానిలో భూముల విలువ గజం రూ.15 వేల నుంచి రూ.17 వేల వరకు ఉందని తాను ఇస్తున్న 50 గజాల స్థలం రూ.7-10 లక్షల వరకు ఉంటుందని అన్నారు.

భారీగా ఏర్పాట్లు చేసిన ఈ సభకు గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన 50,793 మంది ఇళ్ల పట్టాదారులల్లో ఎక్కువ మందిని తరలించారు. పలువురు లబ్ధిదారులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ▶ 2లో

ప్రస్తావించలేదు..

హామీ ఇవ్వలేదు..

సిఎం పాల్గొనే ప్రతి సభలో ఎమ్మెల్యేలు, నియోజకవర్గం ఇన్‌ఛార్జిలు పలు సమస్యలను ప్రస్తావించడం, వాటిని పరిష్కరించేందుకు అనుమతి ఇస్తూ నిధులు కేటాయించడం ప్రతి సభలో జరుగుతోంది. కానీ వెంకటపాలెం సభలో తాడికొండ ఇన్‌ఛార్జి కత్తెర సురేష్ సమస్యలను వివరించలేదు. ఆయనకు మాట్లాడే అవకాశమూ ఇవ్వలేదు. మంగళగిరి ఎమ్మెల్యే మాట్లాడినా సమస్యల ప్రస్తావన లేదు.

తుళ్లూరు రైతు దీక్షా శిబిరంలో కళ్లకు గంతలతో నిరాహార దీక్ష చేస్తున్న మహిళా రైతులు

నల్ల బెలూన్లతో రైతుల నిరసన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి/తుళ్లూరు

పేదలకు ఇళ్లస్థలాల పేరుతో అమరావతిని నాశనం చేయవద్దని భూ సమీకరణలో భూములిచ్చిన రైతులు కోరారు. ఆర్5 జోన్ పేరుతో ఇళ్లపట్టాల పంపిణీకి వ్యతిరేకంగా పలు గ్రామాల్లో రైతులు శుక్రవారం వెంకటపాలెంలో సిఎం సభ జరుగుతున్న సమయంలో నోటికి నల్లరిబ్బన్లు ధరించి, నల్ల బెలూన్లు ఎగురవేసి తమ వ్యతిరేకతను తెలిపారు. రాజధాని ద్రోహులు గో బ్యాక్ పేరుతో ప్లకార్డులు ప్రదర్శించారు. మందడం గ్రామంలో సిఎంకు వ్యతిరేకంగా నేలపైకూర్చుని నిరసన తెలిపారు. టెక్నాలజీ సిటీ రాజధానిలో ఎంపిక చేసిన స్థలాన్ని ఇళ్ల స్థలాలకు కేటాయించడం సబబుకాదని అన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం ఇళ్లస్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తుళ్లూరు, వెలగపూడి, మందడం, కృష్ణాయపాలెం తదితర ప్రాంతాల్లో జరిగిన దీక్షా శిబిరాలో వారు నిరసన తెలిపారు. అనంతవరంలో నల్లజెండాలు, నల్లబెలూన్లతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విలువలేని చెల్లని పట్టాలు పేదలకు ఇస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సిఎం సభకు బస్సుల్లో వెళ్తున్న ప్రజలకు నల్లజెండాలు, నల్లబెలూన్లు చూపుతూ రైతులు నినాదాలు చేశారు. కొందరు నల్ల దుస్తులు ధరించి కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు. ఇళ్లు, దుకాణాల వద్ద నల్లబెల్లూన్లు ఎగురవేశారు. ప్రధాని మోడీ శంకుస్థాపన చేసిన ఉద్దండరాయునిపాలెంలో శిలాఫలకం వద్ద నల్లజెండాలతో నిరసన తెలిపారు. మందడంలో ఉరితాళ్లతో నిరసన తెలిపారు.

మందడం శిబిరంలో నల్లదుస్తులు ధరించి నిరసన తెలుపుతున్న రైతులు

కెనడాలో పల్నాడు యువకుడు అదృశ్యం

35 రోజులు గడిచినా ఆచూకీ తెలియలేదని తల్లిదండ్రుల ఆవేదన

వార్త మెయిన్‌లో

కొడుకు దారుణ హత్య

తలను సంచిలో వేసుకుని వీధుల్లో తండ్రి సంచారం

వార్త మెయిన్‌లో

కృష్ణానదిలో ఈతకు దిగి ఇద్దరు యువకులు మృతి

ప్రజాశక్తి-తాడేపల్లి

పట్టణంలోని సీతానగరం రైల్వే బ్రిడ్జి వద్ద కృష్ణానదిలో శుక్రవారం ఈతకు దిగిన ఇద్దరు యువకులు మృత్యువాత పడ్డారు. ఎస్ఐ శ్రీనివాసరావు వివరాల ప్రకారం.. పట్టణంలోని డోలాస్ నగర్‌కు చెందిన డేరంగుల శంకర్ (19), డేరంగుల కృష్ణయ్య (17) మరో నలుగురితో కలిసి కృష్ణానదిలో ఈతకు వెళ్లారు. వీరంతా సీతానగరం రైలు బ్రిడ్జి వద్ద నదిలోకి దిగారు. శంకర్, కృష్ణయ్య ప్రమాదవశాత్తు లోతైన సుడిగుండాల్లో చిక్కుకోగా గమనించిన మిగతా నలుగురు కాపాడాలంటూ పెద్దగా కేకలు పెట్టారు. అయితే ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో ఫలితం లేకపోయింది. వెంటనే గల్లంతైన వారి తల్లిదండ్రులకు మిగతావారు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో వారు పోలీసులతో ఘటనా స్థలికి చేరుకున్నారు. గజ ఈతగాళ్ల సాయంతో గాలించి మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మంగళగిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతులిద్దరి తల్లుల అక్కాచెల్లెళ్లు, తండ్రులు అన్నాదమ్ములు కావడంతో ఆయా కుటుంబాల్లో తీవ్ర విషాధం నెలకొంఇ. మృతుడు శంకర్ కూలీ పనులకు వెళ్తుండగా కృష్ణయ్య తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. డేరంగుల జ్యోతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

యువకుల మృతదేహాలు

ప్రాణం మీదికి తెస్తున్న సరదా

కృష్ణానదిలో ఈత కొట్టాలనే సరదా ఈ ప్రాంత యువకుల ప్రాణాలు గాల్లో కలిపిపోవడానికి కారణమవుతోంది. ఈ నాలుగు నెలల కాలంలోనే అటు విజయవాడ నగరం, ▶ 2లో

జిజిహెచ్ సూపరింటెండెంట్‌గా మళ్లీ ప్రభావతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా ఎన్.ప్రభావతి శుక్రవారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ ఆస్పత్రికి చెందిన డాక్టర్ కిరణ్ కుమార్ సూపరింటెండెంట్ గా బుధవారం నియమితులయ్యారు. గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభావతిని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్‌గా నియమించారు. ప్రిన్సిపల్‌గా వెళ్లేందుకు ఆమె ఇష్టపడలేదు. దీంతో ప్రభుత్వ పెద్దలను కలిసి తనను తిరిగి ఇదే స్థానంలో కొనసాగించాలని కోరారు. 24 గంటలు పూర్తికాకుండానే మళ్లీ ఉత్తర్వులు మార్పు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దీంతో కిరణ్‌కుమార్ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. తాను సూపరింటెండెంట్‌గా వచ్చే నెల 30తో ఉద్యోగ విరమణ చేయాలని ఆమె భావిస్తున్నారు.

పింఛన్‌దారులకు ఇ-కెవైసి తప్పనిసరి

ప్రజాశక్తి-నరసరావుపేట

మాట్లాడుతున్న ఎటిఒ షేక్ మౌలాలి

నరసరావుపేట ట్రెజరీ కార్యాలయం పరిధిలోని ప్రభుత్వ పెన్షన్ దారులందరూ వెంటనే ఈ-కెవైసి చేయించుకోవాలని అసిస్టెంట్ ట్రెజరి అధికారి షేక్. మౌలాలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ట్రెజరీ కార్యాలయం పరిధిలో 3255 మంది ఉండగా ఇంకా 1 వెయ్యి మందికి పైగా ఈ.కె.వై.సి ప్రక్రియను చేయించుకోవాల్సి ఉండగా ఎక్కువ శాతం మంది ఫ్యామిలీ పెన్షనర్లు ఉన్నారన్నారు. ఈ-కెవైసి చేయించుకోని పెన్షన్ దారులు పెన్షన్ పొందేందుకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఇబ్బందులు అధిగమించాలంటే ఈ-కెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. నరసరావు పేట ఉప ఖజానా కార్యాలయంలో, పెన్షనర్స్ అసోసియేషన్ నరసరావుపేట కార్యాలయంలో ఈ-కెవైసి చేయించుకొనే అవకాశం ఉందని,ఈ అవకాశాన్ని పింఛన్‌దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎన్ సిసి వార్షిక శిక్షణా శిబిరానికి బస్సు ద్వారా తరలివెళుతున్న కెఎల్ యు క్యాడెట్లు

వార్షిక శిక్షణకు తరలివెళ్లిన ఎన్‌సిసి క్యాడెట్లు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఆంధ్రప్రదేశ్ 25వ బెటాలియన్ బిఎన్.ఎన్ సిసి నిర్వహించే వార్షిక శిక్షణ శిబిరానికి కెఎల్ విశ్వవిద్యాలయానికి చెందిన ఉన్న ఆంధ్రప్రదేశ్ 10వ బెటాలియన్ కు చెందిన సుమారు 20 మంది ఎన్ సిసి క్యాడెట్లు శుక్రవారం విశ్వవిద్యాలయం నుండి తరలివెళ్లారు. ఈ సందర్భంగా హాబీ క్లబ్ ఇన్‌ఛార్జి సుబాకర్ రాజు మాట్లాడుతూ ఎన్ సిసి క్యాడెట్లకు వార్షిక శిక్షణ శిబిరం క్యాంపు ప్రాంతం అయిన నాగార్జునా విశ్వవిద్యాలయంలో ఈ నెల 26 నుండి జూన్ 4వ తేదీ వరకు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో క్యాడెట్లకు ఫైరింగ్, మ్యాప్ రీడింగ్, డ్రిల్, అనేక అవరోధాలపైన ప్రత్యేక శిక్షణ తోపాటు వివిధ అంశాలపై ప్రాక్టికల్, థియరీ పరిజ్ఞానం, నాయకత్వ లక్షణాలపైన శిక్షణ ఇస్తారని అన్నారు. దీంతో పాటు వివిధ అంశాల అభివద్ధి కోసం అతిథుల ఉపన్యాసాలు ఉంటాయన్నారు. జట్టుకషిని, నాయకత్వం మరియు ఆత్మవిశ్వాసాన్ని అభివృద్ధి చేసుకోవడం, సామాజిక సేవా కార్యకలాపాల పట్ల అవగాహన కల్పించడం, సేవలు,పౌర జీవితంలో ఉపయోగపడే శిక్షణ గురించి క్యాడెట్లకు వివరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో వైస్ చాన్సులర్ డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కెజసుబ్బారావు, విధ్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు, డీన్ యొక్క సలహాదారులు డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, డాక్టర్ హబీబుల్లాఖాన్, ఎన్ సిసి సమన్వయ కర్త జి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ఊసెత్తని సిఎం

(మొదటి పేజీ తరువాయి)

తరలివచ్చారు. రాజధానిలోని వెంకటపాలెం వద్ద ఏర్పాటు చేసిన పట్టాల పంపిణీ సభా ప్రాంగణం పరిసరాలన్నీ జనంతో నిండిపోయాయి. ఉదయం 8.30 గంటలకే రెండు జిల్లాలకు చెందిన ప్రజలందరినీ ఆర్‌టిసి, విద్యా సంస్థల బస్సులో తరలించారు. సిఎం జగన్ సభా ప్రాంగణంకు 10.30 గంటల సమయంలో వచ్చే సరికి ప్రాంగణం మొత్తం కిక్కిరిసింది. పరిసర రహదారుల్లో ప్రధానంగా సీడ్ యాక్సిస్ రోడ్డులో భారీ జనసందోహం కన్పించింది. సభా ప్రాంగణం నిండిపోవడంతో చాలామంది సిఎం రాక ముందే బయటకు వచ్చి తిరుగుముఖం పట్టారు. కొంతమంది బస్సులోనే కూర్చొండిపోయారు.

వాలంటీర్లు, సచివాలయాల ఉద్యోగులు కూడా ప్రజలను సమీకరించడంలో కీలక భూమిక పోషించారు. సభకు రాకపోతే ఇళ్లపట్టాలు ఇవ్వబోమని చెప్పారని తీరా ఇక్కడికి వస్తే మీకు ఇప్పుడు కాదు మీ సచివాలయాల వద్ద ఇస్తారని వాలంటీర్లు చెప్పారని ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన పలువురు మహిళలు వాపోయారు. ఇందుకోసం తమను ఇంతదూరం తీసుకురావడం దేనికని వారు చెప్పారు. ఎండతీవ్రతకు మహిళలు ఇబ్బంది పడ్డారు. బస్సులు నిలుపుదల చేసిన ప్రదేశం నుంచి సభా ప్రాంగణం వద్దకు చాలా దూరం ఉంది. అంతేగాక సభ ముగిసిన తరువాత మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో తిరుగు ప్రయాణంలో ఎండ తాకిడికి పలువురు మహిళలు డీలాపడ్డారు.

కృష్ణానదిలో ఈతకు దిగి ఇద్దరు యువకులు మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఇటు తాడేపల్లిలో 16 మంది యువకులు మృత్యువాత పడ్డారు. అయినా నదిలో ప్రమాదసూచికలు ఏర్పాటు చేయలేదు. గతంలో తాడేపల్లి పోలీసులు మూడు ప్రాంతాల్లో సీతానగరం వైపు పుష్కర ఘాట్ల వద్ద, రైలు బ్రిడ్జి వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఒక దశలో నదిలో ఎవరూ వెళ్లకుండా ముళ్లకంచెను ఏర్పాటు చేశారు. ప్రమాద సూచిక బోర్డులను, కంచెను లెక్క చేయకుండా వాటిని తొలగించుకుని యువకులు నదిలోకి వెళ్లి ఆటలాడుతున్నారు. ఆ తరువాత సరదాగా ఈత కొట్టాలని నదిలోకి దిగి ప్రాణం మీదికి తెచ్చుకుంటున్నారు. మరిన్ని ప్రాణాలు నీట కరగక మునుపే పోలీసులు గతంలో మాదిరి పటిష్ట చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయండి : సిపిఎం

కృష్ణానదిలో ఈతకు దిగి ఇద్దరు యువకులు మృతిచెందడం పట్ల సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో ఆవేదన వెలిబుచ్చారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. కృష్ణానదిలో ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటుతో పాటు గతంలో వేసిన మాదిరిగా ముళ్లకంచె వేయాలని పోలీసులను కోరారు. పోలీసు అవుట్‌పోస్టు దగ్గర నిఘా పెట్టినట్లు సీతానగరం పుష్కర ఘాట్లు, రైలుబ్రిడ్జి దగ్గర కూడా యువకులు నదిలోకి వెళ్లకుండా నిఘా పెట్టాలని కోరారు.

28న సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష

29 పరీక్షా కేంద్రాలు, 12,359 మంది అభ్యర్థులు

ప్రజాశక్తి-విజయవాడ (ఎడ్యుకేషన్) ఈ నెల 28శ్రీ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని పరీక్షల పరిశీలకులు యం.వి శేషగిరిబాబు కోరారు. ఈ పరీక్షల ఏర్పాట్లపై శుక్రవారం నగరంలోని కలెక్టరేట్లో ఆయా కేంద్రాల ఛీఫ్ సూపరింటెండెంట్లు, లైజనింగ్ ఆఫీసర్లు, సహాయ లైజనింగ్ ఆఫీసర్లు, వెన్యూ సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శేషగిరిబాబు మాట్లాడుతూ యుపిఎస్‌సి ప్రిలిమినరీ పరీక్షకు 12,359 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. ఉదయం 9.30 నుంచి 11:30 గంటల వరకు పేపర్-1 పరీక్షను, మధ్యాహ్నం 2:30 గంటల నుండి 4:30 గంటల వరకు పేపర్-2 పరీక్ష జరుగుతాయని తెలిపారు. ఈ పరీక్షలకు నగరంలో 29 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి 1,174 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు. పటమట కెబిసి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్షలు రాసే 55 మంది విభిన్నప్రతిభావంతుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షల నిర్వహణకు 29 మంది వెన్యూ సూపర్‌వైజర్లతో పాటు 29 మంది లైజన్ ఆఫీసర్లు, 85 మంది అసిస్టెంట్ సూపర్‌వైజర్లను నియమించినట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు మాట్లాడుతూ అన్ని పరీక్ష కేంద్రాలలో జామర్లను, కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. పి సంపత్ కుమార్, డిఆర్‌వో కె. మోహన్‌కుమార్, ఆర్‌డివోలు వైవి ప్రసన్నలక్ష్మి, ఆర్ రవీంద్రరావు పాల్గొన్నారు.

నేడు రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పార్లమెంటు భవనం ప్రారంభోత్సవం రాష్ట్రపతి దౌపది ముర్ము చేత చేయించాలని విశ్వబ్రాహ్మణ కల్యాణ మండపంలో శనివారం సాయంత్రం 5 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎస్.సి. ఎస్‌టి. బిసి,మైనార్టీ ప్రజా సంఘాల కన్వీనర్, న్యాయవాది వై.కె.తెలిపారు. రాష్ట్రపతి స్థానాన్ని గౌరవించకపోవడం దారుణం అన్నారు. ప్రజాస్వామ్యవాదులందరూ ఈఅంశాన్ని ఖండించాలని రౌండ్ టేబుల్‌లో ప్రజా సంఘాల నాయకులందరూ పాల్గొనాలని కోరారు.

వామ్మో..రిజిస్ట్రేషనా..!

- పట్టణాల్లో ఆస్తి విలువకు రెక్కలు
- రిజిస్ట్రేషన్ ఫీజుల లక్ష్యం రూ.531.68 కోట్లు
- గతేడాదికన్నా రూ.174.7 కోట్లు పెరుగుదల
- 30 శాతం పెరగనున్న భూముల విలువ

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

పట్టణాల్లో భూముల విలువ భారీగా పెరగనుంది. ఇందుకోసం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ జిల్లా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ, రవాణా సౌకర్యాల మెరుగుదల, వ్యాపారాల వృద్ధి, గత ఏడాది రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్య తదితరాలను ప్రామాణికంగా తీసుకుని ఆస్తి విలువ పెంపునకు అధికారులు సిద్ధమవుతున్నారు. దీంతో కృష్ణాజిల్లాలో 0 నుంచి 30 శాతం వరకు భూముల విలువ పెరగనుంది. భూ క్రయ విక్రయాలు, భాగస్వాముల మధ్య ఆస్తుల పంపిణీ, రుణాలు తీసుకోవడానికి తనఖా చేసే సమయంలో మార్జిగేజ్ రిజిస్ట్రేషన్ ఫీజులు భారంగా మారనున్నాయి. పన్ను చెల్లింపులకు ఆస్తి విలువ ప్రామాణికంగా మార్చడంతో నగరాలు, పట్టణాల్లో ప్రజలపై పన్నుల భారం పెరగనుంది.

2022-23 ఆర్థిక సంవత్సరంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ ద్వారా రూ.357 కోట్ల 60 లక్షల 62 వేల రూపాయల మేర ప్రభుత్వానికి ఆదాయం సమకూరింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 174 కోట్ల 07 లక్షల 56 వేల రూపాయలు అదనంగా ఆదాయాన్ని పెంచుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో 531 కోట్లా 68 లక్షల 18 వేల రూపాయలుగా ఈ ఏడాది లక్ష్యంగా ఉంది. ఈ మేరకు ఆస్తి మార్కెట్ విలువల రివిజన్ కమిటీ వారు భూమి విలువల పెంపునకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. జెసి చైర్‌పర్సన్‌గా, జడ్పీ సిఇఒ, మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ కమిషన్ (ముడ) విసి, నగరపాలక సంస్థ, మున్సిపల్ కమిషనర్లు, సబ్ రిజిస్ట్రార్లు కన్వీనర్‌లుగా ఉన్న ఈ కమిటీ త్వరలోనే ఈ ప్రతిపాదనలను ఆమోదించనుంది.

10 లక్షల డాక్యుమెంట్‌పై రూ.22,500 అదనపు భారం

మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని ఈడేపల్లి, గొడుగుపేటతోపాటు 7, 9, 11 తదితర ఏడు రెవెన్యూ వార్డులు, గుడివాడ మున్సిపాల్టీలో ఆరు వార్డులు, పెడన మున్సిపాల్టీలో 14 వార్డులు, పలు మండలాల పరిధిలోని కొన్ని గ్రామాల పరిధిలోనూ ఆస్తి విలువ 30 శాతం పెరగనుంది. పెడన మున్సిపాల్టీలో గజం రూ.10 వేలు ఉన్న వార్డులో రూ.13 వేలకు పెరగనుంది. పెడన మండలం నడుపూరు, నందమూరు, కొంకేపూడి, అరిసేపల్లి, ముంజులూరు తదితర గ్రామాల్లో ఎకరం విలువ రూ.10 లక్షల నుంచి రూ.13 లక్షలకు పెరగనుంది. ఈ పెరిగిన ఆస్తి విలువ ప్రామాణికంగానే రిజిస్ట్రేషన్ ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. క్రయ విక్రయాలకు సంబంధించి 7.5 శాతం, మార్టిగేజ్‌కు 0.6 శాతం, గిఫ్ట్ డీడ్‌కు 2.5 నుంచి 3.5 శాతం, పార్టేషన్ డీడ్‌కు 1 శాతం, సెటిల్‌మెంట్ డీడ్‌కు 2.5 శాతం చొప్పున ఫీజులు చెల్లించాలి. రూ.10 లక్షల విలువైన డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్‌కు ఈ నెలాఖరు వరకు రూ.75 వేలు ఫీజుగా చెల్లించాల్సి ఉండగా, జూన్ ఒకటో తేదీ నుంచి రూ.97 వేలు చెల్లించాల్సి వస్తుంది. పెంపు ప్రతిపాదిత ప్రాంతాల్లో ఏకంగా రూ.22,500 వరకు అదనపు ఫీజుల భారం పడుతుంది.

పన్నుల భారం

అద్దె ఆధారిత పన్ను చెల్లింపుల విధానాన్ని నగరపాలక సంస్థలు, మున్సిపాల్టీల్లో తొలగించిన రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లుగా స్థిరాస్తి విలువ ఆధారంగా పన్నులు విధిస్తోంది. తాజాగా ఆస్తి విలువ పెంపుతో ఆయా ప్రాంతాల్లోని గృహాలు, వ్యాపార సముదాయాలపైన పన్నుల భారం పడనుంది.

'రవీంద్ర గ్యాస్ట్రో అండ్ లివర్ కేర్' అరుదైన చికిత్స

పిన్నీసు మింగిన నాలుగేళ్ల చిన్నారికి ఎండోస్కోపి ద్వారా చికిత్స

ప్రజాశక్తి-నరసరావుపేట

అన్నం తింటూ పొర పాటున చేతిలో పిన్నీసు మింగిన 4 ఏళ్ల చిన్నారి అస్వస్థతకు గురయ్యాడు. తల్లిదండ్రులు హుటా హుటిన హాస్పిటల్ కు తర లించగా తక్షణమే పరీక్షలు చేసిన వైద్యులు పిన్నీసు మింగినట్లు గుర్తించి అందించిన అరుదైన చికి త్సకు పట్టణంలోని రవీంద్ర గ్యాస్ట్రో అండ్ లివర్ కేర్ హాస్పిటల్ వేదికగా నిలిచింది. వివరాల ప్రకారం మండలంలోని రావిపాడు గ్రామానికి చెందిన చిన్నారి గురువారం రాత్రి అన్నం తింటూ తెరిచిన పిన్నీసును పొరబాటున నోట్లో పెట్టుకొని మింగేయటం జరిగింది. కొద్దిసేపటికి వాంతులు కావడంతో ఆందోళనకు గురైన చిన్నారి కుటుంబ సభ్యులు నరసరావుపేట పల్నాడు రోడ్డులోని రవీంద్ర గ్యాస్ట్రో అండ్ లివర్ కేర్ హాస్పిటల్ కు తరలించారు. ప్రాథమిక పరీక్షలు చేసి ఎక్సరే తీయగా పిన్నీసు అన్నవాహికకు గుచ్చుకొని మధ్యలో ఆగిపోవడం జరిగిందని గుర్తించారు. ఎండోస్కోపీ ద్వారా తొలగించేందుకు కుటుంబ సభ్యుల అనుమతి పొంది అప్పటి కప్పుడు రాత్రి 12 గంటల సమయంలో ఎనస్తీషియా డాక్టర్ అవినాష్ పర్యవేక్షణలో రవీంద్ర హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కంఠమనేని రవీంద్ర ఎండోస్కోప్ విధానంలో అత్యంత చాకచక్యంగా అన్నవాహికకు గుచ్చుకొని ఉన్న పిన్నిసును కడుపులోనికి తీసుకువచ్చి అనంతరం కడుపులో నుంచి తీసేటప్పుడు పేగులకు,అన్నవాహిక కు రంధ్రాలు పడకుండా, రక్తస్రావం జరగకుండా జాగ్రత్త గా బయటకు తీయడం జరిగింది. చిన్నారి ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడటంతో కుటుంబ సభ్యులు హాస్పటల్ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. చిన్నారి పడిన బాధను వర్ణించలేమని కుటుంబ సభ్యులు తెలిపారు. గ్యాస్ట్రోలజీ జీర్ణకోశ వ్యాధులకు సంబంధించి అపార అనుభవం గడించిన డాక్టర్ రవీంద్ర హాస్పిటల్ కు నరసరావుపేటలో అందుబాటులో ఉండడం అర్ధరాత్రి సమయంలో చికిత్స అందించడం వలనే చిన్నారి ప్రాణాపాయం నుండి బయట పడడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కంఠమనేని రవీంద్ర మాట్లాడుతూ చిన్నారిని ప్రాణాపాయం నుండి కాపాడడం పట్ల తనకెంతో సంతోషంగా ఉందన్నారు. గుంటూరు విజయవాడ వంటి నగరాలలో జరిగే ఇటువంటి అరుదైన ఆపరేషన్ పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట లో జరగడం దీనికి తమ హాస్పిటల్ విజయవంతంగా నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. చిన్నారికి చికిత్స అందించేందుకు సహకరించిన తమ వైద్య బందానికి డాక్టర్ కంఠమనేని కృతజ్ఞతలు తెలిపారు.


ఎక్స్‌రే లో కనిపిస్తున్న పిన్నీసు


చికిత్స జరుగుతున్న విధానం


బయటకు తీసిన పిన్నీసు

రవీంద్ర గ్యాస్ట్రో హాస్పిటల్ అధినేత డాక్టర్ కె. రవీంద్ర

రోడ్డును పరిశీలించిన తహశీల్దార్

ప్రజాశక్తి - యడ్లపాడు

వంకాయలపాడు సాయిబాబా క్రషర్ ప్లాట్ లో నుంచి వసుంధర కంపెనీ, విశ్వతేజ కంపెనీల మధ్య నుండి పోయే గురుకుల పాఠశాల వద్దకు గొల్లుడుకుంట రోడ్డును యడ్లపాడు తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. ఆయా కంపెనీల వాళ్లు తమ భూములకు సంబంధించిన పత్రాలను తీసుకొని యడ్లపాడు ఎమ్మార్వో ఆఫీస్‌కు రావాలని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి-అచ్చంపేట

మండలంలోని కొత్తపల్లి గ్రామ సమీపంలో పెదకూరపాడు మండలం బలుసుపాడుకు చెందిన చెన్నం హనుమంతరావు(46) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. బలుసుపాడుకు చెందిన ప్రత్తి, మిరప ముఠా కూలీలకు చెందిన కొందరు వ్యక్తులు అశోక్ లేలాండ్ వాహనంలో అచ్చంపేట మండలం మాదిపాడు గ్రామం అడవి వద్ద ఉన్న సత్తెమ్మతల్లి అమ్మవారి ఆలయానికి వెళ్లారు. ఇంటికి తిరిగి వెళ్లే క్రమంలో అతివేగంతో వెళ్తున్న వీరి వాహనం కొత్తపల్లి మలుపు వద్ద అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో గాయపడ్డ హనుమంతరావు, వి.ఆదినారాయణ, మరి కొందరిని అచ్చంపేట పిహెచ్ సికు తీసుకువెళ్లారు. హనుమంతరావును సత్తెనపల్లి తరలిస్తుండగా మార్గం మధ్యంలో మృతి చెందాడు. ఆదినారా యణ తలకు తీవ్రగాయాలు కావడంతో గుంటూరు తరలించి నట్లు సమాచారం వీరితో పాటు మారాల సాంబశివరావు,రాచకొండ రోశయ్య, తాళ్లూరి పెద రాగవయ్య, చెన్నం ప్రసాద్ స్వల్ప గాయాలయ్యాయి వీరందరూ అచ్చంపేట పిహెచ్ సిలో వైద్యం చేయించుకుంటున్నారు.

చెన్నం హనుమంతరావు

అపశృతి

అమరావతి నుండి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

రాజధాని అమరావతిలో శుక్రవారం జరిగిన ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని తిరిగి ఆర్‌టిసి బస్సులో వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. అమరావతి ప్రాంతం నుండి బస్సులో తిరిగి వస్తుండగా మధ్యాహ్నం 2 గంటల సమయంలో విజయవాడ రామవరప్పాడు రింగ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. ఆర్‌టిసి బస్సు రామవరప్పాడు రింగు మీదుగా గుణదల మొదటి ఫ్లైవోవర్ దాటిన తర్వాత యూటర్న్ తీసుకుంటుండగా, వెనుక నుండి వచ్చిన లోడ్ లారీ ఢీకొట్టింది. దీంతో గుణదల గాంధీజీ కాలనీ లెనిన్ నగర్‌కు చెందిన పలువురికి గాయాలయ్యాయి. వీరిలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు గుణదల ఒకటో డివిజన్ వాలంటీరు మీనా కుమారి గుణదల పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారు. క్షతగాత్రులను పోలీసులు, స్థానికులు విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. గుణదల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆకట్టుకున్న నాటిక ప్రదర్శనలు

స్థిరాస్తి నాటికలోని సన్నివేశం

ప్రజాశక్తి-నాదెండ్ల

ఎన్‌టిఆర్ ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి నాటిక పోటీలు మండలంలోని సాతులూరులో గురువారం రాత్రి ప్రారంభమయ్యాయి. తొలిరోజు పోటీలను మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు ప్రారంభించి మాట్లాడారు. తొలి ప్రదర్శనగా రంగస్థల కళాకారుల ఐక్యవేదిక వరంగల్ వారి 'కనువిప్పు', ద్వితీయ ప్రదర్శనగా కళానికేతన్ వీరన్నపాలెం వారి 'స్థిరాస్తి', తృతీయ ప్రదర్శనగా హేలాపురి కల్చరల్ అసోసియేషన్ ఏలూరి వారి 'మనసున మనసై' నాటికలను ప్రదర్శించారు. అనంతరం కళాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రదర్శనలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి.

నేడు వాలంటీర్లకు సన్మానం

ప్రజాశక్తి - రెంటచింతల

మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకష్ణారెడ్డి చేతుల మీదుగా నేడు వాలంటీర్లకు సన్మానం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గౌసియా బేగం తెలిపారు పసర్లపాడులో జరిగే ఈ కార్యక్రమానికి మల్లవరం, జెట్టి పాలెం, గోలి గ్రామాలకు చెందిన వాలంటీర్లు హాజరుకావాలని కోరారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

ప్రజాశక్తి-మంగళగిరి

స్థానిక బాప్టిస్టుపేటకు చెందిన 33 సంవత్సరాల యువకుడు కంతేటి సుధాకర్ (ఇమ్మానియేల్) వివర్స్ కాలనీ హిందు స్మశానాల వద్ద రోడ్డు పక్కన ఉన్న ఓ ఇంట్లో శుక్రవారం తెల్లవారుజామున అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. స్మశానవాటికకు తరలించే స్వర్గపురి వాహనాన్ని సుధాకర్ నడుపడం, డప్పు వాయించడం వంటి పనులు చేస్తే జీవనం సాగిస్తూ ఉంటాడు. అతనికి రెండేళ్ల క్రితం వివాహమైంది. అతనికి భార్య,ఒక కుమార్తె ఉన్నారు. కొన్ని సంవత్సరాలుగా వీవర్స్ కాలనీ హిందు స్మశానల వద్ద నివాసం ఉంటున్న బాదంగంటి మహిళతో సంబంధం ఉన్నట్లు ఆమెతో సహజీవనం చేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే మృతుడు సుధాకర్ బాప్టిస్టుపేటలోని తన ఇంటి నుండి గురువారం రాత్రి వెళ్లిన అనంతరం శుక్రవారం తెల్లవారుజామున శవం కావడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శుక్రవారం తెల్లవారుజామున సుమారు 5:30 గంటల సమయంలో సుధాకర్ చని పోయాడంటూ అతని తండ్రి బాబూరావు కు నాగమ్మ ఫోన్ చేసింది. ఆ సమాచారం అందుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని చూడగా ఇంట్లో నేలపై మృతదేహం పడుకోబెట్టి ఉందని, అతని మెడపై తాడు లేదా చీరతో ఒత్తిన గుర్తులు ఉన్నట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఇదే విషయంపై నాగమ్మను నిలదీయగా ఆమె అక్కడ నుండి పారిపోయి పోలీసులను ఆశ్రయించినట్లు తెలుస్తోంది. నాగమ్మ చెప్పిన వివరాల ప్రకారం పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించినట్లు సమాచారం.

PASSPORT LOST

I **Pallapothu Lakshmi Roja**, **D/o CH Koteswara Rao** Resident of Door No: 10-151, Eetha kottu vari Street, Kankipadu, NTR Dist. I have Lost my Passports on **26-05-2023 Passport bearing No: U9476986** and my Daughter **Pallapothu Deepshika Shree Passport bearing No: U9476340** in Guntur City, Gandhi Market area Lalapet SHO Limits if anyone found please contact **89853 47705**

మహారాజశ్రీ నరసరావుపేట అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో..

E.A 29/23 E.A 2/19 E.P 36/18 OS 4/17.

1) మెడబలిమి మేరీ..వగైరాలు. ....పిటిషనర్లు.

V/S

1) మెడబలిమి గోవ శౌరయ్య. వగైరాలు..

...రెస్పాండెంట్స్.

Notice. to R2.

మెడబలిమి విలియమ్ బాబు S/o కొండయ్య, రోమన్ క్యాథలిక్ క్రిస్టియన్, రావిపాడు గ్రామ నివాసి. (ప్రస్తుతం ఎక్కడ ఉన్నది తెలియదు. ది. 22-07-2016 నుండి ఎక్కడ ఉన్నది తెలియదు)

పై నెంబరు E.A 29/23 లో మీకు నోటీసు జారీ కాగలందులకు గాను సదరు పై కోర్టు వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా ఈ పేపర్ ప్రకటన ద్వారా వాయిదా తేదీని తెలియజేయగలందుకు గాను ఆర్డరు వేసి యున్నారు. కావున మీరు **ది.16-06-2023** వ తేదీన శ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షముందు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వులతో

వాయిదా 16-06-2023.

ఇట్లు.

ముత్తవరపు వెంకటేశ్వర్లు చౌదరి,
పిటిషనర్ తరపు న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో..

E.A 30/23 E.A 3/19 E.P 36/18 OS 4/17.

1) మెడబలిమి మేరీ..వగైరాలు .....పిటిషనర్లు.

V/S

1) మెడబలిమి గోవ శౌరయ్య.. వగైరాలు..

.... రెస్పాండెంట్స్.

Notice. to R2.

మెడబలిమి విలియమ్ బాబు S/o కొండయ్య, రోమన్ క్యాథలిక్ క్రిస్టియన్, రావిపాడు గ్రామ నివాసి. (ప్రస్తుతం ఎక్కడ ఉన్నది తెలియదు. ది. 22-07-2016 నుండి ఎక్కడ ఉన్నది తెలియదు).

పై నెంబరు E.A 30/23 లో మీకు నోటీసు జారీ కాగలందులకు గాను సదరు పై కోర్టు వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా ఈ పేపర్ ప్రకటన ద్వారా వాయిదా తేదీని తెలియజేయగలందుకు గాను ఆర్డరు వేసి యున్నారు. కావున మీరు **ది.16-06-2023** వ తేదీన శ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షముందు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వులతో

వాయిదా 16-06-2023.

ఇట్లు.

ముత్తవరపు వెంకటేశ్వర్లు చౌదరి,
పిటిషనర్ తరపు న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడు జిల్లా

NOTICE
IN THE COURT OF THE HON'BLE
II ADDL. DIST. JUDGE:: GUNTUR
M.V.O.P.No: 1334 / 2017

Between:
Veerisetty Lakshmi @Lakshmi Ravi ..... Petitioner
And
Manikandan Babu & Another .... Respondents

To,
R-1: Manikandan Babu, S/o.Babu, R/o.Door No:23-1-499, Opp.to Mahalakshmi temple, Fathekhan pet, Nellore post,P.S.R.Nellore Dist. (Owner-cum-Driver of Lorry bearing No:AP 16 TB 6759)

పై నెంబరు O.P లో పిటీషనర్ యాక్సిడెంటులో వల్లంశెట్టి ధనుంజయ మరణించి నందున నష్ట పరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు O.P.లో 1వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈవార్త పత్రిక ద్వారా మీకు తెయజేయమని ది: 29-05-2023కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనిచో శ్రీకోర్టు వారిచే మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 29-05-2023

తోట శ్రీనివాసరావు,
పిటీషనర్ తరపు అడ్వకేట్, గుంటూరు.
సెల్ :9848461613

మహారాజశ్రీ నరసరావుపేట అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

IA 351/2021 in OS 70/2016

Between:-పాములపాటి శ్రీనివాస్ ...వాది/పిటీషనర్

అండ్

జొన్నకూటి రత్న కుమారి(డైడ్)

...రెస్పాండెంట్స్/ప్రతివాది అండ్ 3 అదర్స్

To,

R2:-పిల్లి జీవన్ కుమార్, S/o Not Known
R3:-పిల్లి వినీత్, S/o జీవన్ కుమార్
R4:-పిల్లి శ్రవణ్, S/o జీవన్ కుమార్

R2 to R4. R/o.House No:5-59-4/A, వార్డ్ నెం.5, 5th లైన్, కోబాల్ట్‌పేట్, గుంటూరు పట్టణం, గుంటూరు జిల్లా.

పై నంబర్ దావా లో ప్రతివాది పైన విక్రయ అగ్రిమెంట్ సేల్ తాలుకు దావా దాఖలు చేయగా ది.13-10-2017నే వాది కోర్టుకు హాజరు కాలేనందున సదరు దావాను కోర్టు వారు Dismiss Far Default చేసినారు. సదరు Dismissal Order Dt.13-10-2017 ను Set aside చేయ నిమిత్తం U/o 9 Rule 9 మరియు U/s 5 Limitation Act క్రింది 1140 రోజులు Debyను Condone చేయమని IA 351/2021 దాఖలు చేయగా సదరు పిటీషన్‌లో R2 to R4 కు నోటీసు పంపించిననూ ముట్టనందున శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం సబ్స్టిట్యూట్ సర్వీస్ ద్వారా పేపరు పబ్లికేషన్ నిమిత్తం 16-06-2023 వ తేదికి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉ॥గ॥ 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుసుకొనవలెను. లేని యెడల ఎక్స్‌పార్టీ చేసి మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో

వాయిదా తేది:16-06-2023

ఇట్లు

పంగులూరి ఆంజనేయులు చౌదరి,
అడ్వకేట్, నరసరావుపేట,
సెల్.నెం:9849314557.

విప్పర్లపల్లెటూరుకు పల్నాడు కలెక్టర్

- విద్య, వైద్యం, పారిశుధ్యంపై పరిశీలన - క్లాప్ మిత్రలతో కాఫీ
- రక్తహీనత ఉన్న పిల్లల తల్లిదండ్రులకు సూచనలు

ప్రజాశక్తి - నరసరావుపేట

రక్తహీనతపై సూచనలిస్తున్న కలెక్టర్

విద్యార్థినితో పుస్తకాన్ని చదివిస్తున్న కలెక్టర్ ఎల్.శివశంకర్

గ్రామోదయం కార్యక్రమంలో భాగంగా రొంపిచర్ల మండలం విప్పర్లపల్లిలో పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ శుక్రవారం పర్యటించారు. రక్తహీనత ఉన్న పిల్లలు, తక్కువ ఎత్తు, తక్కువ బరువు ఉన్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. ఫ్యామిలీ ఫిజీషియన్, వియ్ లవ్ రీడింగ్ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. పారిశుధ్యం పనులు, చెత్త సేకరణపై వివరాలడిగారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులతో మాట్లాడి వారిని సత్కరించారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి చదువులో విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించేందుకు వారితో పాఠ్య పుస్తకాలను చదివించారు. అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ నిర్వహణ తీరు, పౌష్టికాహారం పంపిణీ అందిస్తున్న వివరాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ కల్పశ్రీ, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు, తహశీల్దార్ జి.అంకారావు, ఎంపిడిఒ కె.మ్యాథ్యూస్‌బాబు, సర్పంచ్ జి.రామిరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఐదు వారాలు పని చేస్తే ఒక్కవారమే కూలి..

- పని మొత్తం చేసినా కూలి సరిగా పడడం లేదు
- ఉపాధి హామీ కూలీల ఆవేదన

చిలకలూరిపేట మండలం బొప్పూడి, నరసరావుపేట మండలాల్లో కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

ప్రకాశక్తి - చిలకలూరిపేట

ఐదు వారాల నుండి పని చేస్తుంటే ఒక్క వారానికే డబ్బులిచ్చారని, కూలి కూడా రూ.183 మాత్రమే పడిందని ఉపాధి హామీ కూలీలు ఆవేదన వెలిబుచ్చారు. మండలంలోని బొప్పూడిలో ఉపాధి హామీ పని ప్రదేశాలను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులతో కలిసి కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి వై.రాధాకృష్ణ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు కూలీలు మాట్లాడుతూ తాము కొలతల ప్రకారం పని మొత్తం చేస్తున్నా కూలి సరిగా పడడం లేదని, పే స్లిప్‌లు ఇవ్వడం లేదని చెప్పారు. అనంతరం రాధాకృష్ణ మాట్లాడుతూ సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని, తాగునీరు, మజ్జిగ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఏడాదికి 200 పని దినాలు కల్పించి కనీస వేతనం రూ.600 అమలు చేయాలని, పట్టణాలకూ ఈ చట్టాన్ని విస్తరించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎస్.లూథర్ మాట్లాడుతూ జాతీయ మొబైల్ మొనరేటింగ్ విధానాన్ని రద్దు చేయాలని, మేట్‌ల వ్యవస్థను పునరుద్ధరించాలని కోరారు. ఏ రోజు పని కొలతలు ఆరోజే తీసి కూలిని నిర్ధారించాలని, వారంవారం డబ్బులివ్వాలివ్వడంతోపాటు కూలీలకు బీమా సదుపాయాన్ని వర్తింపజేయాలని కోరారు. ఈ అంశాలపై 29న కలెక్టరేట్ వద్ద చేపట్టే ధర్నాకు కూలీలంతా తరలిరావాలని కోరారు. పరిశీలనలో రైతు సంఘం నాయకులు బి.శంకరరావు, మేట్‌లు, కూలీలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నరసరావుపేట

మండలంలోని ములకలూరు, ఇస్సపాలెం, ఉప్పలపాడు, అరవపల్లి, లింగంగుంట్ల తదితర గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశాలను వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీశ్వరరెడ్డి సందర్శించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతంలో మాదిరే పనిముట్లు ఇవ్వాలని, చేసిన పనికి అప్పుడే కొలతలు వేసి కూలిని నిర్ధారించాలని కూలీలు కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూలీలను పనులకు రావాలంటేనే విసుకుచెంది మానేసేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని చెప్పారు. బయోమెట్రిక్ విధానం, బడ్జెట్‌లో కోత, పని వేళల్లో మార్పులు ఇందులో భాగమని చెప్పారు. అర్హులైనా అనేకమందికి జాబ్‌కార్డులు రద్దు చేస్తున్నారని, వాటిని సత్వరమే పునరుద్ధరించాలని కోరారు.

కేక్‌ను కట్ చేస్తున్న యరపతినేని శ్రీనివాసరావు తదితరులు

మదర్ థెరిస్సా హాస్పిటల్ ఉచిత వైద్యశిబిరం

ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహణ - ప్రారంభించిన యరపతినేని

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక మదర్ థెరిస్సా హాస్పిటల్ వద్ద శుక్రవారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రారంభించగా సుమారు 200 మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ నాగోతు ప్రకాష్‌రావు, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ కె.గౌతమ్, ఆర్థోపిడిషియన్ డాక్టర్ బ్రహ్మయ్య, జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ శ్రీవిద్య, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అనిత, న్యూరో ఫిజీషియన్ డాక్టర్ ప్రమోద్, ఫిజియోథెరపీ నిపుణులు డాక్టర్ దిలీప్, యెగా, ప్రకృతి వైద్యులు సుజాత వైద్యసేవలు అందించారు. తొలుత ఎన్టీఆర్, మదర్ థెరిస్సా చిత్రపటాలకు యరపతినేని శ్రీనివాసరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. మున్సిపల్ మాజీ చైర్మన్ యెల్లినేడి రామస్వామి, టిడిపి నాయకులు నాగోతు శౌరయ్య, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మక్కపాటి రామచంద్రరావు పాల్గొన్నారు.

సత్తెనపల్లి ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్‌గా డాక్టర్ లక్ష్మణరావు నియమితులయ్యారు. ఈయన ఆస్పత్రిలో పిల్లల వైద్యులుగా పని చేస్తున్నారు. ఇప్పటి వరకూ సూపరింటెండెంట్‌గా పని చేసిన డాక్టర్ వెంకట్రావు ప్రమోషన్ మీద ఒంగోలు ప్రభుత్వాస్పత్రికి వెళ్లగా నూతనంగా సీనియారిటీ ప్రకారం డాక్టర్ లక్ష్మణరావును నియమించారు. ఈ మేరకు బాధ్యతలను ఆయన శుక్రవారం చేపట్టారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు కె.రామకృష్ణ, రాజమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన సూపరింటెండెంట్‌ను వైద్యులు, సిబ్బంది సత్కరించారు. ఈ సందర్భంగా కె.రామకృష్ణ, రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఆస్పత్రిలో సేవలను మరింత మెరుగుపర్చాలని, అందరి సహకారంతో ఆస్పత్రి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. వైద్య సేవల్లో ఆస్పత్రిని మొదటి స్థానంలో ఉంచాలన్నారు. డాక్టర్ లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ గతంలో తాను ఎన్నో ఆస్పత్రుల్లో పని చేశానని, అయితే సత్తెనపల్లి ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చొరవ అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంఒ శోభారాణి, ఏవో భవాని, నర్సింగ్ సూపరింటెండెంట్ రాధ, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

నరసరావుపేట జెఎన్‌టియులో

29 నుండి పాలీసెట్ కౌన్సెలింగ్

ప్రజాశక్తి-నరసరావుపేట

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని పల్నాడు రోడ్డులో ఉన్న జెఎన్‌టియు కాలేజీలో ఈ నెల 29 నుండి వచ్చే నెల 5వ తేదీ వరకు పాలీసెట్ కౌన్సెలింగ్ ఉంటుందని కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్. సిహెచ్ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు 1 నుండి 12,000 ర్యాంకర్లు, 2వ రోజు 12,001 నుండి 27,000 ర్యాంకర్లు, 3వ రోజు 27,001 నుండి 43,000 ర్యాంకర్లు, 4వ రోజు 43,001 నుండి 59,000 ర్యాంకర్లు, 5వ రోజు 59,001 నుండి 75,000 ర్యాంకర్లు, 6వ రోజు 75,001 నుండి 92,000 ర్యాంకర్లు, 7 వ రోజు 92,001 నుండి 1,08,000 ర్యాంకర్లు, 8 వ రోజు1,08,001 నుండి చివరి ర్యాంక్ వరకు కౌన్సెలింగ్ ఉంటుందని వివరించారు. ఓసీ, బీసీ సామాజిక తరగతులకు చెందిన అభ్యర్థులు రూ.700, ఎస్సీ, ఎస్టీలు రూ.250 చొప్పున కౌన్సెలింగ్ ఫీజు ఆన్‌లైన్ ద్వారా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కౌన్సెలింగ్‌కు వచ్చేవారు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలతోపాటు రెండు సెట్ల జిరాక్సులు, పాలీసెట్ హాల్‌టిక్కెట్, ర్యాంక్ కార్డు, 4-10 తరగతుల స్టడీ సర్టిఫికెట్, పదో తరగతి టీసీ, మార్కుల జాబితా, సామాజిక తరగతి ధ్రువపత్రం, 2020 జనవరి తర్వాత తీసుకున్న ఆదాయ ధ్రువపత్రం, ఇడబ్ల్యూఎస్ పత్రం (2023-24), ఆధార్ కార్డు తెచ్చుకోవాలని తెలిపారు.

ఉపయోగించని వస్తువులను ఆర్ఆర్ఆర్ సెంటర్లలో ఇవ్వండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్- రీ సైకిల్ -రియూజ్) కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మి తులసి సాంబశివరావు, మునిసిపల్ కమిషనర్ కె.షమ్మి కోరారు. ఈ మేరకు అవగాహన కార్యక్రమాన్ని స్థానిక 13వ సచివాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్లల్లో వాడని దుస్తులు, బూట్లు, చెప్పులు, టోపీలు, పరుపులు, బెడ్ షీట్లు, దుప్పట్లు, పుస్తకాలు, బ్యాగ్‌లు, పిల్లలు ఆడుకునే బొమ్మలు, సైకిళ్లు, కుర్చీలు, టేబుళ్లు, మంచాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు తదితర వస్తువులను ఆర్ఆర్ఆర్ సెంటర్‌లో అందిస్తే వాటిని అవసరం ఉన్న పేదలకు అందిస్తామని చెప్పారు. వస్తువులు అందించాలనుకున్న వారు సచివాలయాల్లో ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు పి.చిట్టి, జి.వెంకటేశ్వర్లు, ఎస్.వెంకటేశ్వర్లు, చెంచిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు విజయ సారథి, షఫీ, సచివాలయాల పర్యావరణ సెక్రటరీలు లక్ష్మీప్రసన్న, తులసి, సరిత, సుధారాణి, వంశీ, గౌరీశంకర్, ప్రదీప్ సిబ్బంది, కొండలరావు పాల్గొన్నారు.

గోలిలో గ్రామోదయం

ప్రజాశక్తి - రెంటచింతల : మండలంలోని గోలి గ్రామంలో శుక్రవారం గ్రామోదయం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫ్యామిలీ డాక్టర్, వియ్ లవ్ రీడింగ్, ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంపు, రక్తహీనత, ఓటర్ల నమోదుపై చర్చించారు. తహశీల్దార్ కె.పుల్లారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ నరేందర్‌రెడ్డి, సర్పంచ్ ఎం.చంద్రం ఇఒపిఆర్‌డి రామచంద్రరావు, డిటి రాజారావు, విఆర్ఒ నాసరరెడ్డి పాల్గొన్నారు.

వైఫల్యాలనే విజయ సోపానాలు చేసుకోవాలి

యువతకు మానసిక దృఢత్వం ఎంతో అవసరం- సైకాలజిస్టులు వర్క్‌షాప్‌లో వర్సిటీ వీసీ

ప్రజాశక్తి-ఎఎన్‌యు

సమాజ వికాసంలో సైకాలజిస్టుల పాత్ర అమోఘమని, యువత మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వీసీ పి.రాజశేఖర్ అన్నారు. స్పందన ఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సైకాలజిస్టులకు రెండు రోజుల వర్క్‌షాప్ వర్సిటీలో శుక్రవారం ప్రారంభమైంది. తొలిరోజు ముఖ్యఅతిథిగా హాజరైన వీసీ మాట్లాడుతూ బాధితుల యొక్క సమస్యలను అనేక కోణాల్లో విశ్లేషించి, వారి సమస్యలకు మూలకారణాన్ని గుర్తించడంలో, వారిని సరైన వారిగా తీర్చిదిద్దడంలో సైకాలజిస్టుల కృషి అభినందనీయమన్నారు. యువతకు మానసిక ధృఢత్వం కావాలని, ప్రతీ చిన్న సమస్యకూ కుంగిపోకూడదని చెప్పారు. జీవితంలో ప్రతిఒక్కరికీ విజయాలు, వైఫల్యాలు సర్వసాధారణమని, అందుకోసం ప్రాణాలను బలిపెట్టడం సరికాదని అన్నారు. వైఫల్యాలే విజయ సోపానాలు కావాలని ఆకాంక్షించారు. 'యువతకు మానసిక దృఢత్వం అందించేందుకు స్పందన ఈదా ఫౌండేషన్ ఛైర్మన్ ఇ.శామ్యూల్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. శామ్యూల్‌రెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబంలో

మాట్లాడుతున్న వీసీ

జరిగిన బాధాకర సంఘటన మరే కుటుంబంలోనూ జరగకూడదనే సంకల్పముతో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటుగా మరెన్నో ప్రాంతాలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కష్టాలు భయపెట్టడానికి రావనీ... ఎలా బతకాలో నేర్పడానికి వస్తాయని అన్నారు. స్పందన ఈద ఫౌండేషన్ గతంలో వర్సిటీతో ఎంఒయు కుదుర్చుకుని, సమన్వయంతో మరెన్నో కార్యక్రమాలకు రూపకల్పన చేస్తోందని తెలిపారు. వర్క్‌షాప్‌లో ఎస్ఇఐఎఫ్ ఉభయ తెలుగు రాష్ట్రాల కమిటీ సభ్యులు 150 మందికి పైగా సైకాలజిస్టులు హాజరయ్యారు. ఈమో కేర్ మేనేజింగ్ డైరెక్టర్ సీతాలక్ష్మి శివకుమార్, సీబీటీ శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈదా అంజిరెడ్డి పర్యవేక్షించారు.

నిరసన తెలియజేస్తున్న నాయకులు, ఉద్యోగులు

గుంటూరు బస్టాండ్‌లో ఎస్‌డబ్ల్యూఎఫ్ నిరసన

ప్రజాశక్తి-గుంటూరు :ఆర్టీసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఆర్టీసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు శుక్రవారం గుంటూరు బస్టాండ్ ఆవరణలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యం. హరిప్రసాద్, జిల్లా కార్యదర్శి టివిజి రవిశంకర్ మాట్లాడుతూ పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని, కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, ఆర్టీసి స్థలాలు కాపాడాలని, అశాస్త్రీయమైన క్యాడర్ స్ట్రెంగ్త్ బదిలీలు ఆపాలని, అప్పీల్స్ పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి రానున్న రోజుల్లో ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు.

పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న మట్టుపల్లి మోహన్

వినుకొండ పట్టణంలోని వివిధ విద్యాసంస్థల్లో 10వ తరగతి చదివి, ఏప్రిల్ 2023లో జరిగిన పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను మాస్టర్‌మైండ్స్ ఆధ్వర్యంలో నేడు సాయంత్రం 5 గంటలకు పట్టణంలోని విఎల్ఎస్ రెసిడెన్సీలో ప్రతిభా పురస్కారాలు నిర్వహిస్తున్నట్లు మాస్టర్‌మైండ్స్ అడ్మిన్ అడ్వైజర్ మట్టుపల్లి మోహన్ తెలిపారు. శుక్రవారం బ్రాడీపేటోలని సంస్థ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్టేట్ సిలబస్ అయితే 550 మార్కులు, ఆపైన ఐసిఎస్ఈ సిలబస్ అయితే 550 ఆపైన, సిబిఎస్ఈ అయితే 450కిపైగా మార్కులు పొంది ఉండాలనానరు. పైన సాధించిన వారిని అభింనందనలు తెలిపారు. కార్యక్రమానికి హాజరవుతున్న విద్యార్థులు వారి గుర్తింపు కార్డు(ఆధార్/స్కూల్ ఐడి కార్డు), పదో తరగతి పరీక్షల్లో సాధించిన మార్కుల జాబితా(ఇంటర్నెట్ కాపీ) తీసుకొని రావాలన్నారు. రిజిస్ట్రేషన్ కోసం 9248722281, 8885040515 నంబర్లలో సంప్రదించాలన్నారు.

రేపటి నుండి తెనాలిలో టిపిఎల్ క్రికెట్ టోర్నీ

బ్రోచర్‌ను ఆవిష్కరించిన సిఐ ఎస్.వెంకట్రావు

ప్రజాశక్తి-తెనాలి

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐ వెంకట్రావు

ఈనెల 28 నుంచి ప్రారంభం కానున్న తెనాలి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ బ్రోచర్ను శుక్రవారం పట్టణ టు టౌన్ సిఐ ఎస్. వెంకట్రావు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ పేరిట క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. నిర్వాహక కమిటీ నుంచి కనపర్తి జవహర్ కుమార్ మాట్లాడుతూ టోర్నీని ఆదివారం ఉదయం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రారంభిస్తారన్నారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.25వేలు, రెండో బహుమతిగా రూ.15వేలు, మూడవ బహుమతి గా రూ.10వేలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో నిర్వాహక కమిటీ బృందం మట్లపూడి రాజేశ్వరరావు, కె వెంకటసుబ్బయ్య, ఎం కోటేశ్వరరావు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

ఇద్దరు మహిళా పోలీసులకు గాయాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వెంకటపాలెంలో సిఎం జగన్ పర్యటనలో బందోబస్తులో పాల్గొని తిరిగి పత్తిపాడు వెళ్తున్న ఇద్దరు మహిళా పోలీసులు స్థానిక ఏటుకూరు వద్ద శుక్రవారం మధ్యాహ్నం రోడ్డుప్రమాదంలో గాయపడ్డారు. ఈఘటనలో గనికపూడి సచివాలయం మహిళా పోలీసు భార్గవి, పత్తిపాడుకు చెందిన మహిళా పోలీసు రజనీ గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం గుంటూరులోని బాలజీ ఆస్పత్రికి తరలించారు. ప్రత్తిపాడు ఎస్ఐ డి.రవీంద్రబాబు వీరిని పరామర్శించి ధైర్యం చెప్పారు. రూ.10వేలు వైద్య ఖర్చుల కోసం అందచేశారు.

సమిష్టి కృషితోనే ప్రగతి సాధ్యం

ఉద్యోగులకు అండగా ప్రభుత్వం ఉంది

ఎంప్లాయిస్ వెల్ఫేర్ ప్రభుత్వ సలహాదారు ఎన్. చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి -ఎఎన్‌యు

సమిష్టి కృషితోనే ప్రగతి సాధ్యం అనీ, ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎంప్లాయిస్ వెల్ఫేర్ ప్రభుత్వ సలహాదారు ఎన్. చంద్ర శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించిన నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ స్పోర్ట్స్ 2023 అవార్డుల ప్రధానోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ఉద్యోగులకు ఏ విధమైన సమస్యలు ఉన్నా విశ్వ విద్యాలయ విసి ఆచార్య పి .రాజశేఖర్ వెనువెంటనే స్పందించి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తున్నారని ప్రశంసించారు. అదేవిధంగా ఏవైనా ఉద్యోగులకు పెద్ద పెద్ద సమస్యలు ఉన్నట్లయితే తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పక్షాన ఉన్నదని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విలువలతో వారి విధులను నిర్వర్తించాలని పేర్కొన్నారు. నాన్ టీచింగ్ ఎంప్లాయిస్‌కు అభినందనలు తెలిపారు. విసి ఆచార్య పి రాజశేఖర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ పురోభివృద్ధి కోసం ప్రతీ ఒక్కరూ వారి విధులను ఎంతో చక్కగా నిర్వర్తిస్తున్నారని భవిష్యత్తులో మరింతగా బాధ్యతలను నిర్వర్తించాలని ఉద్యోగులకు తెలియజేశారు. ఉద్యోగుల కోసం మరిన్ని సేవలు చేయటానికి సిద్ధంగా ఉన్నానని ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. విశ్వవిద్యాలయ బోధన బోధనేతర సిబ్బంది సహకారంతో విద్యార్థులకు ఉత్తమ సేవలు అందుతున్నాయని సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో గౌరవ అతిథులుగా పాల్గొన్న విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య డాక్టర్ బి కరుణ , విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య డాక్టర్ పి. వరప్రసాద్ మూర్తి సిబ్బందికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ టి .అనిల్ కుమార్, జనరల్ సెక్రటరీ కే. శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ ఎన్ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ బి నర్సారెడ్డి, ఆర్. ప్రకాశరావు, పి.ఆనంద్ కుమార్, వికాస కార్యవర్గ సభ్యులు విశ్వవిద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు . క్రీడలలో గెలుపొందిన సిబ్బందికి బహుమతుల ప్రదానం చేశారు.

విజిలెన్స్ జిల్లా ఎస్‌పిగా ఈశ్వరరావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బాధ్యతలు స్వీకరిస్తున్న ఈశ్వరరావు

గుంటూరు రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్సుమెంట్ నూతన అధికారిగా కె.ఈశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర గవర్నర్ వద్ద ఎ.డి.సిగా పనిచేస్తూ బదిలీపై ఆయన గుంటూరు విజిలెన్సు, ఎన్‌ఫోర్సుమెంట్ శాఖ ఉమ్మడి జిల్లా అధికారిగా నియమితులయ్యారు. 2010 గ్రూపు-1 అధికారిగా ఎంపిక అయిన ఉమ్మడి రాష్ట్రంలో పలు జిల్లాల్లో డిఎస్‌పిగా పనిచేశారు. 2018 వ సంవత్సరంలో అదనపు ఎస్.పి. గా పదోన్నతి పొంది పశ్చిమ గోదావరి జిల్లా లోనూ, గుంటూరు అర్బన్ శాంతిభద్రతల విభాగంలో అదనపు ఎస్.పి. గా విధులు నిర్వహించారు. తరువాత గవర్నర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. నాన్ కేడర్ ఎస్‌పిగా పదోన్నతి పొంది బదిలీపై గుంటూరు వచ్చారు.

స్లీపర్ సర్వీసును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి నుండి హైదరాబాద్‌కు రెండు స్లీపర్ సర్వీసులు

ప్రజాశక్తి-తెనాలి :ప్రజా రవాణాలో ముఖ్య భూమిక పోషిస్తున్న ఆర్టీసీ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తుందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. తెనాలి డిపో నుంచి హైదరాబాద్‌నకు నూతనంగా రెండు స్లీపర్ సర్వీసులు అందుబాటులోకి వచ్చాయి. వాటిని ఎమ్మెల్యే శివకుమార్ శుక్రవారం ప్రారంభించారు. డిపో మేనేజర్ రాజశేఖర్ మాట్లాడుతూ తెనాలి నుంచి రాత్రి 9:30 కు స్లీపర్ సర్వీస్ హైదరాబాదుకు బయలుదేరుతుందని, అలాగే హైదరాబాద్ ఈసీఐఎల్ నుంచి తెనాలికి రాత్రి 9 గంటలకు సర్వీస్ బయలుదేరుతున్నారు. టికెట్ ధర రూ.760గా నిర్ధారించినట్లు చెప్పారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డిపో సిబ్బంది పాల్గొన్నారు

శిక్షణలో విద్యార్థులు తయారు చేసిన పేపర్ పూలు

నగరాలులో వేసవి శిక్షణా శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు:జన విజ్ఞాన వేదిక, చిల్డ్రన్స్ క్లబ్ గుంటూరు, నగరాలు శాఖల ఆధ్వర్యంలో బాల, బాలికలకు ఈనెల 22వ తేదీ నుండి వేసవి వినోదం శిక్షణా కార్యక్రమం కొనసాగుతోంది. ఈ శిక్షణా శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు జెవివి జిల్లా ప్రతినిధి వల్లభాపురపు ప్రసాద్ రంగు పేపర్లతో వివిధ రకాల పువ్వులు, గ్రీటింగ్ కార్డులు, న్యూస్ పేపర్‌తో రకరకాల టోపీలు తయారు చేయడంలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. వాటితో పాటు విద్యార్థులకు మ్యాజిక్ చేసి చూపిస్తూ వివిధ పొడవులు కలిగిన తాళ్ళను సమానం చేయడం ద్వారా మనమంతా ఒకటే అని వివరించారు. కాగితం ముక్కలను చించి వాటిని దండ లాగా తయారుచేసి చూపించారు. పిల్లలు చేయదగిన చిన్న చిన్న మ్యాజిక్ అంశాలు వారికి నేర్పించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ చాలామంది అద్భుతాలు మాయలు మంత్రాలు అని చెప్పే వాటి వెనక ఎటువంటి మాయలు మంత్రాలు లేవని దాని వెనుక ఉన్నది కేవలం సైన్స్ సూత్రాలేనని, కాబట్టి ప్రతి విద్యార్థి చిన్నప్పటినుండే శాస్త్రీయ దక్పథాన్ని కలిగి ఉండాలని, నమ్మకాలకి మూఢనమ్మకాలకి మద్య తేడాను తెలుసుకొని మంచి పౌరులుగా ఎదగాలని చెప్పారు. కార్యక్రమంలో జెవివి జిల్లా కార్యదర్శి బెల్లంకొండ ప్రసాద్, చిల్డ్రన్స్ క్లబ్ అధ్యక్షులు జి రమణ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-కారెంపూడి

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని బట్టువారిపల్లి గ్రామంలో తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం అధికారులతో కలిసి గ్రామోదయ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామోదయ కార్యక్రమంలో భాగంగా ప్రతినెల గ్రామానికి రెండుసార్లు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం జరుగుతుందా లేదా అని డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న అంగన్వాడి కేంద్రం భవనాన్ని తహశీల్దార్ పరిశీలించారు గర్భిణిలకు,చిన్నారులకు మంచి పోషకాలు అందించే అంగన్వాడి కార్యకర్తలు పని చేయాలని ఆయన సూచించారు.ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేయడం త్వరగా పూర్తి చేయాలని ఆయన అన్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం పనులను పరిశీలించారు సక్రమంగా డబ్బులు వస్తున్నాయా అని ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో డ్రైనేజీ సమస్యగా ఉందని గ్రామస్తులు తెలియజేయగా పంచాయతీ అధికారులకు ఆయన వెంటనే డ్రైనేజీ పనులను పరిష్కరించాలని ఆయన ఆదేశించారు గ్రామంలోని తడి చెత్త పొడి చెత్త కేంద్రాన్ని పరిశీలించి అక్కడ పని చేస్తున్న క్లాప్ మిత్ర వారితో అల్పాహారం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎరువ కాసియా,ఈ పిఓపిఆర్డి సత్యప్రసాద్, వైద్యాధికారి,సూపర్వైజర్లు గ్రామ పంచాయతి కార్యదర్శి రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

బట్టువారిపల్లిలో ఉపాధి పనులను పరిశీలిస్తున్న తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్

ఉప్పరపాలెంలో..

ప్రజాశక్తి - యడ్లపాడు

ఉప్పరపాలెంలో శుక్రవారం గ్రామోదయం కార్యక్రమం నిర్వహించారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్‌ను పల్నాడు జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ చంద్ర శేఖర్ సందర్శించారు. పిల్లలకు, గర్బిణిలకు ఇస్తున్న ఆహారాన్ని ఎంఆర్ఓ డాక్టర్ గోపి నాయక్ పరి శీలించారు. ఉదయం 8 గంటల నుండి గ్రామం కలియతిరిగి గ్రామ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి పిల్లలకు అందుతున్న పోషకాహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామం లోని గర్బిణిలను, బాలింతలను, పుట్టుకతో ఎదుగుదల లేని పిల్లలు, మంచాలకు పరిమితమైన రోగులను వారి ఇంటి వద్దకు వెళ్లి అవసరమైన పరీక్షలు నిర్వహించారు. కావాల్సిన మందులు ఇవ్వడం జరిగింది. గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ పున్నారావు, హెచ్ఎస్ కోటేశ్వరరావు, హెచ్‌వి గంగనమ్మ పాల్గొన్నారు.

నందిగామలో పర్యటిస్తున్న జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్

గ్రామ సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

దోమల వలన కీటక జనిత వ్యాధులు సంక్రమిస్తాయని దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పల్నాడు జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ ప్రజలకు సూచించారు. సత్తెనపల్లి మండలం నందిగామ గ్రామ సచివాలయన్ని మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ శుక్రవారం సందర్శించారు. అనుమానిత డెంగ్యూ రోగి ఇంటిని సందర్శించి పలు సూచనలు చేశారు. గ్రామంలో జరుగుతున్న ఫ్రైడే డ్రై డే కార్య క్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి, గ్రామ ప్రజలకు ఫ్రై డే డ్రై డే ప్రాముఖ్యత, ఆరోగ్య విద్య గురించి, దోమల నివారణకు దోమ తెరల వాడకంపై ప్రజలకు సలహాలు, సూచనలను చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారులు ఖాదీర్, సంపూర్ణదేవి తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే పక్కాగా నిర్వహించాలి

ప్రజాశక్తి - రెంటచింతల

జగనన్న భూ హక్కు, భూ రక్షణ పథకంలో భాగంగా చేపట్టనున్న భూ సర్వే పక్కగా నిర్వహించాలని ఈ విషయంలో ఎలాంటి తప్పులు దొరలడానికి వీల్లేదని సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి నాగ శేఖర్ ఆదేశించారు శుక్రవారం మండలంలోని పసర్లపాడు రైతులకు రీసెర్వేపై అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సదస్సులో గురజాల ఆర్డీవో అధ్యక్షత వహించారు నాగ శేఖర్ మాట్లాడుతూ పొలాలవిస్తీర్ణము, సరిహద్దులు, ఒకరి పొలాన్ని మరొకరు ఆక్రమించుకుంటే తక్షణమే స్పందించి నివేదికను సమర్పించాలన్నారు త్వరలో మిగతా గ్రామ పంచాయతీల్లో రీ సర్వే ప్రారంభమవుతుందన్నారు ఈ అవగాహన సదస్సులో తహశీల్దార్ కె.పుల్లారావు ఆర్ఐ రాజారావు, కాంతారావు సర్పంచి లక్ష్మమ్మ సర్వేయర్ సుధాకర్ గ్రామాల విఆర్వోలు పాల్గొన్నారు.

సాతులూరులో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-నాదెండ్ల

మండలంలోని సాతులూరులో ఎన్టీఆర్ విగ్రహాన్ని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు గురువారం రాత్రి ఆవిష్కరించారు. గచ్చు అరుగు యువత ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన నాటక పోటీలను పత్తిపాటి ప్రారంభించారు. ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేసిన గచ్చు అరుగు సెంటర్ యువతను ఆయన అభినందించారు. ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు, నరసరావుపేట నియోజకవర్గం ఇన్‌ఛార్జి చదలవాడ అరవిందబాబు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో సమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి-అచ్చంపేట

జగనన్న కాలనీలలో సమస్యలు వెంటనే పరిష్కరించాలని, గ్రామాల అభివృద్ధికి అందరూ కలిసి రావాలని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. శుక్రవారం జరిగిన అచ్చంపేట మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమా వేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. మండల స్థాయి అధికారులు, ఎంపిటిసిలు, ఎంపీపీలు, సర్పంచ్ లు హాజరయ్యారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొన్ని గ్రామాల్లో జగనన్న కాలనీల నిర్మాణంలో సమస్యలను వెంటనే పరిష్కరించి.. ఇళ్ల స్థలాలు కేటాయించాలని సూచించారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు సూచించిన పనులు వెంటనే జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవలందించే విషయంలో రాజీపడొద్దని వైద్య సిబ్బందికి సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. నిధుల పంపిణీలో అన్ని గ్రామాలకు సమాన అవకాశాలు ఉండేలా చూస్తానని చెప్పారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

విశేష సేవలందిస్తున్న వాలంటీర్లు

ప్రజాశక్తి-నరసరావుపేట

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందజేయడంలో వాలంటీర్ల పాత్ర కీలకమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 22, 23, 24, వార్డులకు సంబంధించి 'వాలంటీర్లకు వందనం' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య కీలకంగా ఉంటూ, గౌరవ వేతనం ద్వారా విశేష సేవలు అందిస్తున్న వాలంటీర్లను గుర్తించి ప్రభుత్వం సత్కరించడం గొప్ప విషయమన్నారు. సచివాలయాలు, వాటికి అనుబంధంగా నెల కొల్పిన వాలంటీర్ల వ్యవస్థ చక్కని సత్ఫలితాలని స్తున్నాయన్నారు. అర్హులను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను నేరుగా అందించడంలో ప్రభు త్వానికి లబ్ధిదారులకు మధ్య వాలంటీర్ వ్యవస్థ వారధిగా నిలుస్తోందన్నారు. స్థానికంగా ఉన్న సామాజిక, వ్యక్తిగత సమస్యల్ని గుర్తించి అర్హుల తో దరఖాస్తు చేయించడం వంటి పనుల్లో వాలంటీర్లు కీలకంగా వ్యవహరి స్తున్నారని కొనియాడారు. కోవిడ్ సమయంలో వాలంటీర్లు అందించిన సేవలు నిరుపమానమని ప్రశంసిం చారు. కార్యక్రమంలో ఆయా అవార్డు ఇంచార్జ్ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం పొందిన వాలంటీర్లతో ఎమ్మెల్యే, అధికారులు

ప్రజాశక్తి-అచ్చంపేట

ప్రతి ఒక్కరికీ మంచి జరగాలన్న సీఎం శ్రీ వైఎస్ జగన్ లక్ష్యం కోసం వాలంటీర్లు మరింత బాధ్యతగా పనిచేయాలని పెదకూరపాడు శాసన సభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. శుక్రవారం అచ్చంపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన వాలంటీర్లకు సేవా పురస్కార ప్రదానోత్సవంలో ఆయన పాల్గొన్నారు. మండలంలో ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులతో పాటు నగదు పురస్కారాలు అందజేశారు. ఇద్దరికి సేవా వజ్ర అవార్డులు, ఐదుగురికి సేవా రత్న, 258 మందికి సేవ మిత్ర అవార్డులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వాలంటీర్లు సేవాదక్పథంతో పని చేయాలని సూచించారు. ఉత్తమ సేవలందించే వాలంటీర్లు.. భవిష్యత్తులో నాయకులుగా ఎదిగే అవకాశముంటుందన్నారు.

క్రోసూర్ తాలూకా యూనిట్ ఎపిజిఇఎ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష

ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించండి

ప్రజాశక్తి-బెల్లంకొండ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా క్రోసూర్ తాలూకా యూనిట్ ఎపిజిఇఎ ఆధ్వర్యంలో శుక్ర వారం పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో రిలే నిరా హార దీక్ష జయప్రదంగా నిర్వహించారు. రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న వారికి జిల్లా అధ్యక్షులు రామిరెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేశారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఎపిజి ఇఎ అధ్య క్షులు స్వర్ణ చిన రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి నలది రవి, క్రోసూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు శిఖా శాంసన్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలని అన్నారు. సిపిఎస్ రద్దుపరిచి ఓపీఎస్‌ను పున రుద్ధరించాలని, ప్రతి నెల ఒకటో తేదీనే జీతభత్యాలు చెల్లించేలా చట్టం చేయా లని, 12వ వేతన సవరణ చేయాలని, 11వ పి ఆర్ సి అమ లులో ప్రభుత్వం చేసుకున్న ఒప్పం దాల్లో భాగంగా ఆర్థికపరమైన బకాయిలను డిఎ ఎరియర్స్ ను తక్షణమే విడుదల చేయాలని, ఉద్యోగులు దాచుకున్న సొమ్ములకు జిపిఎఫ్ ఎపిజిఎల్ఐ భద్రత కల్పించాలని, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ రోజునే అన్ని ఆర్థిక ప్రయోజనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పీటర్ డామియన్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎం ఫ్లోరెన్స్ క్రోసూరు తాలూకా యూనిట్ కార్యదర్శి రత్తయ్య అసోసియేట్ ప్రెసిడెంట్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

కారెండపూడిలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-కారెంపూడి

వైసీపీ పాలనలోనే గ్రామాల అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగం గా మండల కేంద్రమైన కారెంపూడి లోని తోట బజారులో రెండవ రోజు గడపగడప కార్యక్రమాన్ని శుక్ర వారం నిర్వ హించారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరిం చారు పార్టీలకు అతీతంగా నవరత్నాలు అందరికి అందించాలనేదే తమ ధ్యేయ మని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేకల శారద శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి షేక్ షఫీ, సర్పంచ్ ప్రమీల భాయ్ తేజ నాయక్, చిలుకూరు చంద్రశేఖర్‌రెడ్డి, కొమ్ము చంద్రశేఖర్ ఈఓపిఆర్డి సత్య ప్రసాద్, పంచాయతీ సెక్రెటరీ కసిన్య నాయక్ పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
శనివారం 27 మే 2023

సిపిఎం అభిమాని శివయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం కాజ గ్రామానికి చెందిన ప్రజానాట్యమండలి సీనియర్ కళాకారుడు, సిపిఎం అభిమాని దొంత శివయ్య (72) అనారోగ్యంతో గురువారం మృతిచెందగా శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. కాజలోని ఆయన స్వగృహంలో శివయ్య భౌతికకాయానికి సిపిఎం సీనియర్ నాయకులు జె వి రాఘవులు, మాజీ సర్పంచ్ ఈదా నాగేంద్ర రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. ఎస్ చెంగయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు ఏం బాలాజీ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భీమిరెడ్డి కోటేశ్వరి ఘన నివాళులర్పించారు.

తాగునీటి పైప్‌లైన్ లీకేజి

ప్రజాశక్తి - దుగ్గిరాల

కృష్ణా నది నుండి తెనాలి పట్టణానికి తాగునీటిని సరఫరా చేసే పైప్లైన్ స్థానిక అలీనగర వద్ద లీకేజీకి గురవుతుంది. శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు డెల్టా కాలువ తుంగభద్ర కెనాల్ పక్కనున్న జలవనరుల శాఖ తవ్వన గుంతలు నిండిపోతున్నాయి. లీకేజీ సరి చేయక పోయినట్లయితే నీటి ప్రవాహం నివాస ప్రాంతాల్లోకి చేరే ప్రమాదం ఉన్నది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పైప్ లైన్ మరమ్మతులు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు అంటున్నారు.

రోడ్ల విస్తరణ పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కమిషనర్ రోజా

రోడ్ల విస్తరణలో పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ఇతర విభాగాల అధికారులు సమన్వయంతో పనులు చేపట్టాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పెద్ది రోజా తెలిపారు. శుక్రవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పట్టణ ప్రణాళిక విభాగం సమీక్ష నిర్వహించారు. సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో రోడ్ల విస్తరణలో జిఎంసి ఆయా విభాగాలతో పాటు, ఆర్అండ్‌బి, విద్యుత్ శాఖలతో కూడా సమన్వయం చేసుకోవాలన్నారు.విస్తరణ పనులు ఎక్కువ కాలం సాగితే ప్రజలు ఇబ్బందులకు గురి అవుతారని, కావున వేగవంతం చేయాలన్నారు. ఏటి అగ్రహారం విస్తరణ పనులు వేగంగా నిర్వహించాలని, విస్తరణ జరిగిన ప్రాంతంలో వెంటనే డ్రైన్ నిర్మాణం చేపట్టాలన్నారు. మీడియా డివైజ్ డిస్‌ప్లే ఫీజులు, బకాయిలు చెల్లించని బోర్డులను వెంటనే తొలగించాలని సిటీ ప్లానర్‌కు స్పష్టం చేశారు. బకాయిల వసూళ్లకు ప్రణాళిక అధికారులకు రోజువారీ లక్ష్యాన్ని కేటాయించాలన్నారు. కోర్టు కేసుల్లో కౌంటర్లు, అఫిడవిట్లు పక్కాగా నమోదు చేయాలని, కంటెమ్ట్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, కోర్టు కేసుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కేసుల వారీగా ప్రతి వారం సిటీ ప్లానర్ సమీక్ష చేయాలని ఆదేశించారు.సమావేశంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్లు మూర్తి, కోటయ్య, ఏసిపిలు బాబురావు, అజయ్‌కుమార్, అశోక్‌కుమార్, డిఈఈ రమేష్‌బాబు, టిపిఎస్‌లు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సదస్సు పోస్టర్ విడుదల

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కెఎల్ విశ్వవిద్యాలయంలోని బిఎఐఎఎస్ విబాగం అద్వర్యంలో జూన్ 1నుండి 3వరకు మూడు రోజుల పాటు వర్చువల్ విధానంలో అంతర్జాతీయ సదస్సు జరుగుతుందని విబాగాధిపతి డాక్టర్ వెంకటేశ్వరకుమార్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ చాంబర్‌లో పోస్టర్ ను విడుదల చేశారు. సాంఘీక శాస్త్రంలోని 'పర్యావరణం సుస్థిరత మరియు సాంకేతికతల ప్రభావం' అంశం పైన ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో వ్యక్తలు ఈ సదస్సులో వారి ఆలోచనలను ప్రసంగిస్తారని తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథివర్మ, ప్రోఫెసర్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎం.హెచ్.ఎస్. డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, సదస్సు కన్వీనర్ డాక్టర్ అభిజిత్ సంత్రా, విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు.

ఢిల్లీ ప్రభుత్వంపై పెత్తనం కోసం తెచ్చిన

ఆర్డినెన్స్‌ను కేంద్రం ఉపసంహరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

అధికార యంత్రాంగంపై అజమాయిషితో సహా ప్రధాన పాలక రంగాలపై ఢిల్లీ ప్రభుత్వానికి ఉన్న హక్కులను పరిరక్షిస్తూ సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును తుంగలో తొక్కేందుకు మొండిగా ఆర్డినెన్స్ జారీ చేసిన కేంద్రం తీరు సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం కల్పించడమేనని, దీని ఖండిస్తున్నట్లు అవగాహన సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ అక్కడి ప్రభుత్వ అధికారాలన్నీ హరించడానికి కేంద్రం చేయని ప్రయత్నం లేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర వ్యవహారాలపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని శాంతి, భద్రతలు, పోలీస్ వ్యవస్థ, భూ సంబంధిత అంశాల్లో మినహా, మిగతా అన్ని విషయాల్లో ఢిల్లీ ప్రభుత్వానికే అధికారం ఉంటుందని స్పష్టంగా తీర్పు నిచ్చిందని, ఆ తీర్పుపై ఆగ్రహించిన కేంద్రం, ఈ నెల 20వ తేదీ అర్ధరాత్రి మరో ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని పేర్కొంది. అధికారుల బదిలీ, పోస్టింగ్, నిఘాకు సంబంధించి లెఫ్టినెంట్ గవర్నర్‌కే సర్వాధికారాలు కట్టబెట్టిందని, కేంద్రం నియమించిన అధికారులకే చాలా అధికారాలు ఇచ్చిందని, ఇది సమాఖ్య విధానంపైనే దాడి అని, ఈ ఆర్డినెన్స్‌ను ఉపసంహరించేలా ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేసింది.

'అవగాహన' ఆధ్వర్యంలో రేపు ఆరోగ్య సభ

ప్రజాశక్తి-గుంటూరు

అవగాహన సంస్థ ప్రతి ఆదివారం నిర్వహించే ఆరోగ్య సభలో భాగంగా ఈ నెల 28న చెవి, ముక్కు, గొంతు సమస్యలపై సభను ఏర్పాటు చేసింది. స్థానిక అరండల్‌పేటలో 15/1లోని కుబేరా టవర్స్‌లో ఉన్న అవగాహన కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఆరోగ్య సభను ఏర్పాటు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన వక్తగా ప్రముఖ ఇఎన్‌టి సర్జన్, గవర్నమెంట్ హాస్పిటల్‌లో సీనియర్ వైద్యులు డాక్టరు కె.రవి పాల్గొంటారని తెలిపారు. చెవి, ముక్కు, గొంతు వ్యాధులతో పాటు తల, మెడకు సంబంధించిన సమస్యలపై కూడా అవగాహన కల్పిస్తారని, సందేహాలను నివృతి చేస్తారన పేర్కొన్నారు. సంబంధిత వ్యాధులు ఉన్న వారికి తగు చికిత్స గురించి తెలియజేస్తారని పేర్కొంది. ఈ ఆరోగ్య సభకు అందరూ హాజరుకావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేసింది.

హజ్ యాత్రకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-పెదకాకాని

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున హజ్ యాత్రకు ఎర్పాట్లు సంతప్తి కరంగా కొనసాగుతున్నాయని అంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటిస్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె ఇక్బాల్ అహమ్మద్ పెర్కొన్నారు. హజ్ యాత్రికుల కోసం తాత్కాలిక హజ్ హౌజ్ ను సిరాజుల్ ఉలూమ్ మదరసలో ఏర్పట్లను అయన పరిశిలించారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్టం నుంచి తొలిసారిగ హాజిలు విజయవాడ అంతర్జాతీయ విమనశ్రేయం నుంచి పవిత్ర మక్కా , మదీన నగరాలకు నేరుగా విమానాల్లో వెళ్తున్నారన్నారు. టికెట్ ధరలో వ్యత్యాసం గురించి డిప్యూటీ సిఎం అంజాద్ బాషా , ఆంధ్రప్రదేశ్ స్టేట్ హజ్ కమిటి చైర్మన్ బి ఎస్ గౌసల్ అజాం సిఎం జగన్మోహనరెడ్డి దష్టికి తీసుకెళ్ళగానే అయన వ్యత్యాసం ప్రభుత్వం భరిస్తుందని చెప్పి, భారీ మొత్తన్ని హాజిల ఖాతాల్లో జమచేయడం ఒక అద్భుతం అని పెర్కొన్నారు.

కళాకారులకు ఎన్టీఆర్ పురస్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, సినీ మాటల రచయిత బుర్రా సాయి మాధవ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శకపురుషుని శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియేటర్లో మంగళవారం ఎన్టీఆర్ నటించిన కొండవీటి సింహం చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. శతాబ్ది ఉత్సవాల్లో రోజుకొక కళాకారులను సత్కరించే కార్యక్రమంలో భాగంగా ప్రముఖ పౌరాణిక, సాంఘిక నాటక కళాకారుడు, కర్నూలు జిల్లా టిడిపి సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పెనికలపాటి హనుమంతరావు చౌదరి, పౌరాణిక కళాకారుడు చాగంటి రాఘవ రెడ్డి లను మాజీ మిర్చి యార్డు చైర్మన్ వెన్నా సాంబశివ రెడ్డి, బట్రాజు సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ పి ప్రసన్నఆంజనేయ రాజు, ఈదర శ్రీనివాసరావు, సోమవారపు సాంబశివరావు, చుక్కపల్లి పెదబాబు, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, పెమ్మసాని పోతురాజు తదితరులు ఎన్టీఆర్ జ్ఞాపికను అందించి సత్కరించారు. కార్యక్రమంలో థియేటర్ కమిటీ సభ్యులు డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, సోమవరపు నాగేశ్వరరావు,శాఖమూరి చిన్న, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, దేవిశెట్టి భాస్కర్, గుమ్మడి ప్రసాద్, కంకిపాటి శ్రీనివాస్, ముళ్ళపూడి వెంకట్, నరసయ్య, నల్లూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విలువలకు బిజెపి తిలోదకాలు

కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి జక్కా శ్రీనివాస్

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

చారిత్రక తప్పిదానికి మోదీ పాల్పడుతున్నాడని, నియంతృత్వం, మత మౌఢ్యపు బిజెపి పాలనతో రానున్న తరాలు ఇబ్బందులకు గురౌతాయని కాంగ్రెస్‌పార్టీ పొన్నూరు నియోజకవర్గ ఇంచార్జి జక్కా శ్రీనివాస్ అన్నారు. నూతన పార్లమెంట్ ఆవిష్కరణ, రాజదండ ప్రతిష్టను వ్యతిరేకిస్తూ శుక్రవారం మాట్లాడిన జక్కా శ్రీనివాస్ - వేలాదిమంది పోరాటవీరుల ప్రాణత్యాగాలతో సిద్ధించిన భారతదేశ స్వాతంత్ర్యాన్ని అపహాస్యంచేస్తూ సావర్కర్ జయంతి రోజున ప్రజాస్వామ్యంలో దేవాలయంగా భావించే నూతన పార్లమెంటు భవనాన్ని ప్రారంభించడం, ఆ కార్యక్రమానికి రాష్ట్ర పతిని ఆహ్వానించకపోవడం ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇవ్వడమేని ఆయన తెలిపారు. రాజదండ ప్రతిష్టించడంతో రాజరికానికి బీజం వేస్తున్నారని, ఇది చారిత్రిక తప్పిదంగా నిలువనుందన్నారు. ప్రజాస్వామ్య పార్టీలన్నీ ఈ కార్యక్రమాన్ని బహిష్కరించా యని, మనరాష్ట్రంలోని బాబు, జగన్, పవన్ లు మాత్రం బిజెపి పక్షాన నిలబడటం వారి నీతిమాలిన పదవీకాంక్షను తేటతెల్లంచేస్తుందని దుయ్యబట్టారు.

ప్రధాని హుందాగా వ్యవహరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పార్లమెంట్ నూతన భవనం సెంట్రల్ విస్టా ప్రారంభోత్సవం ఎవరు చేయాలన్న దానిపై ఏర్పడ్డ వివాదం నగుబాటు కలిగిస్తోందని, ఈ విషయంలో ప్రధాని మోదీ హుందాగా వ్యవహరించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేసింది. స్థానిక అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సభ్యులు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. 'ప్రతిష్టాత్మకమైన పార్లమెంట్ భవనం చుట్టూ వివాదాలా! సిగ్గుచేటు' అని విమర్శించారు. విద్యావేత్త, విశ్లేషకులు ఇ.చంద్రయ్య మాట్లాడుతూ ప్రతిష్టాత్మక పార్లమెంట్ భవన సముదాయం ఆదివారం ప్రారంభించనున్నారని, దీని శంకుస్థాపన నుండి ఎన్నో వివాదాలు ముసురుకున్నాయని అన్నారు. దీని ప్రారంభోత్సవం విషయంలో కూడా అధికార, ప్రతిపక్ష పార్టీలు పట్టుదలకు పోవడం దేశ ప్రజలను కలవరపరుస్తోందని అన్నారు. సీనియర్ సిటిజన్స్ నాయకులు ఆర్.వెంకటరత్నం మాట్లాడుతూ పార్లమెంట్ కొత్త భవనం వివాదాలకు, విమర్శలకు అతీతంగా శుభసూచకంగా ప్రారంభం కావాలన్నది దేశ ప్రజల ఆకాంక్ష అని, పట్టుదలకు పోకుండా రాష్ట్రపతి చేత ప్రారంభోత్సవం జరిగేలా ప్రధాని చొరవ తీసుకుంటే అటు భారత్, ఇటు ప్రధాని పేరు ప్రతిష్టలు మారుమోగుతాయని అభిప్రాయపడ్డారు.

పెన్షనర్స్ ఇకెవైసి కచ్చితంగా చేయించుకోవాలి

ప్రజాశక్తి-తెనాలి

ప్రభుత్వ పించనుదారులు ఖచ్చితంగా ఈకెవైసి చేయించుకోవాలని పెన్షనర్స్ అసోసియేషన్ తెనాలి యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు మాచిరాజు రామకృష్ణ మూర్తి, బొమ్మదేవర వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఈకెవైసి సబ్ ట్రెజరీ కార్యాలయంలో చేస్తున్నారని, ట్రెజరీకి వెళ్లే సమయంలో ఫించనుదారులు తమ సిఎఫ్ఎంఎస్ ఐడి నెంబరు, ఆధార్‌కు అనుసంధానమైన ఫోన్ నెంబరుకు గల ఫోను, ఆధార్ కార్డు విడిగా తీసుకువెళ్ళాలన్నారు. ట్రెజరీకి వెళ్ళలేని వృద్ధులు వారికి సంబంధించిన పై తెలిపిన వివరాలు కుటుంబ సభ్యులదారానైనా ట్రెజరీకి పంపి ఈకెవైసి చేయించుకోవాలన్నారు. ఇతర వివరాలకు పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో సంప్రదించాల్సిందిగా కోరారు.

వల్లభరావుపాలెం డ్రెయిన్‌లో ఉపాధిపనులు

ప్రజాశకి- పొన్నూరు రూరల్

పొన్నూరు మండల పరిధిలోని పాండ్రపాడు - వల్లభరావుపాలెం డ్రైన్‌లో జరుగుతున్న ఉపాధిహామీ పనులలో ఉపాధి కూలీలతో పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జక్కా శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.గ్రామీణ భారతీయులకు నాటి కాంగ్రెస్ అందించిన ఈ బహత్తర పథకం నేడు కోట్లాదిమందికి ఆసరాగా నిలుస్తుందని, వలసలను నియంత్రించి, ఉన్న ఊర్లోనే కచ్చితమైన పనిదినాలతో ఉపాధిని అందించటం ద్వారా పేదల జీవితాల్లో కాంగ్రెస్

జవసత్వాలు నింపిందన్నారు. సాగుకు ముందే కాలువలు మరమ్మతు చేసుకుంటే సాగునీరు వృధా అవ్వకుండా పంట దిగుబడి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో కశింశెట్టి శివప్రసాద్, కమ్మెల శ్రీను, అంబటి సాంబయ్య, కంచెర్ల సాంబయ్య, దాది మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులపై విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్ :అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని ప్రజలకు బాలల హక్కుల పరిరక్షణపై ప్రతి కార్యకర్త విస్తృత ప్రచారం చేయాలని గుంటూరు జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ విభాగం కౌన్సిలర్ జి. రోజ్ లీనా అన్నారు. శుక్రవారం పొన్నూరు మండలం పరిధిలోని జూపూడి గ్రామంలో పొన్నూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'బాలల హక్కుల పరిరక్షణ' అవగాహన కార్యక్రమం లో ఆమె మాట్లాడారు. యువతి యువకుల వివాహ వయసు 21గా ప్రభుత్వం నిర్ణయించిందని, ఆ లోపు వివాహం చేయడం నేరమని, బాలల హక్కులు, అక్రమ రవాణా ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై అంగన్వాడీలకు అవగాహన కల్పించారు. అంగన్వాడి పరిధిలోని కార్యకర్తలు అనాథలైన పిల్లలను గుర్తించి జిల్లా బాలల పరిరక్షణ విభాగ కేంద్రానికి తెలియజేయాలని పేర్కొన్నారు. డిసిపియు ఫీల్డ్ వర్కర్ రవి తోపాటు మామిళ్ళపల్లి ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ సంపూర్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు జెవికె కిట్లు

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్ : పొన్నూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరానికి జగనన్న విద్యా కానుక కిట్లులో భాగంగా శుక్రవారం నిడుబ్రోలు జిల్లా పరిషత్ పాఠశాల స్టాక్ పాయింట్‌కు విద్యార్థుల స్కూల్ యూనిఫామ్ సరఫరా చేవారు. మండలంలో 6,804 యూనిఫామ్ సరఫరా అందినట్లుఎపిఒ గోపి తెలిపారు.

మైనర్ బాబుకు తెలుగుయువత పరామర్శ

ప్రజాశక్తి మంగళగిరి

టిడిపి గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వి మైనర్ బాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. శుక్రవారం టిడిపి తెలుగు యువత నాయకులు మునగపాటి ప్రసన్న వెంకటేశ్వరరావు, మునగపాటి నాగేశ్వరావు, బుల్ల కోటి మక్కివారిపేట లో నివాసం ఉంటున్న వి మైనర్ బాబును పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

సిఎంకు ఘన స్వాగతం

సిఎం జగన్ వెంకటపాలెం సభ కోలాహలంగా జరిగింది. ఇళ్లపట్టాల లబ్ధిదారులు భారీగా తరలివచ్చారు. మహిళలకు ఇళ్లపట్టాలను సిఎం పంపిణీచేశారు. సిఎం వెంకటపాలెం వచ్చిన సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు స్వాగతం పలికారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధికారులు, వైసిపి నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర మునిసిపల్ పరిపాలనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మీ, గృహ నిర్మాణ శాఖ ముఖ్యకార్యదర్శి ఆజయ్‌జైన్, సిఆర్‌డిఎ కమిషనర్ వివేక్ యాదవ్, గుంటూరు కలెక్టర్ వేణుగోపాలరెడ్డి, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, మంత్రులు విడదల రజనీ, మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్, తానేటి వనిత, కారుమూరి నాగేశ్వరరావు, జోగి రమేష్, ఎంపి నందిగం సురేష్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా సురేష్, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్యే ఆళ్లరామకృష్ణారెడ్డి, అన్నాబత్తుని శివకుమార్, నంబూరు శంకరరావు, ముస్తాఫా తదితరులున్నారు. సభలో సిఎంతో పాటు మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్లరామకృష్ణారెడ్డి, మంత్రులు జోగిరమేష్, ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున తదితరులు ప్రసంగించారు. తాడేపల్లికి చెందిన మహిళ గొట్టిముక్కల హైమవతి సొంత ఇల్లు తనకు కలగా మారిందని, ఇనాళ్లుకు కల నెరవేబోతుందని పేర్కొన్నారు. ఇళ్ల పట్టాల లబ్ధిదారులతో సిఎం ఫొటో దిగారు. ఇళ్ల స్థలాలకు సంబంధించిన లే అవుట్‌ల ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆయన పరిశీలించారు.

సిఎంఎ ఫలితాల్లో మాస్టర్‌మైండ్స్ విద్యార్థులకు ఆలిండియా 2, 3 ర్యాంకులు

ప్రజాశక్తి-గుంటూరు

సిఎంఎ ఫౌండేషన్‌లో ఆలిండియా 2, 3వ ర్యాంకులు సాధించిన టెంకాయల దీక్షిత్, లక్ష్మీప్రసన్నకు ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా వారిని సన్మానించనున్నట్లు మాస్టర్ మైండ్స్ అడ్మిన్ అడ్వైజర్ మట్టుపల్లి మోహన్ శుక్రవారం తెలిపారు. ఈ మేరకు వారిని కలకత్తాలోని హెడ్‌క్వార్టర్స్‌కు రమ్మని సదరు సంస్థ లేఖలు పంపిందన్నారు. ఈనెల 28న వారిని ఘనంగా సత్కరించనున్నారని తెలిపారు. ఇటువంటి ఆలిండియా ర్యాంకులు సాధించటం మాస్టర్‌మైండ్స్‌కు కొత్తేమి కాదని, ఈర్యాంకుల వెనుక ఉన్న విద్యార్థులు, సిబ్బంది కృషికి మట్టుపల్లి మోహన్ అభినందనలు తెలిపారు.

ర్యాంకర్లు టెంకాయల దీక్షిత్, లక్ష్మీప్రసన్న

తెలంగాణ ఎంసెట్‌లో విజ్ఞాన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లో విజ్ఞాన్ జూనియర్ కాలేజీకి చెందిన విద్యార్థులు అనేక మంది ఉత్తమ ర్యాంకులు సాధించారని విజ్ఞాన్ జూనియర్ కాలేజి సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్ శుక్రవారం తెలిపారు. వడ్లమూడి విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జె.మోహన్‌రావు మాట్లాడుతూ వడ్లమూడిలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలకు చెందిన జి.విష్ణువర్ధన్‌బాబు 673, జె.జితేంద్రమోహన్ 2189, టి.శ్రీనివాస్‌రెడ్డి 2424, ఎం.వరుణ్ 2910, ఎమ్.పవన్‌సాయి 3163, జె.చంద్రశేఖర్ 3183 ర్యాంకులు సాధించారని వివరించారు. ప్రణాళికాబద్ధమైన విద్యాబోధన వల్లనే అన్ని పోటీ పరీక్షల్లో తమ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని చెప్పారు. 46 ఏళ్లకుపైగా అనుభవం, అవగాహనతో తాము విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఉత్తమ ర్యాంకులతో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్స్ ఉపాధ్యక్షులు లావు శ్రీకృష్ణదేవరాయలు, విజ్ఞాన్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు జె.మోహన్‌రావు, వై.వెంకటేశ్వరరావు అభినందించారు.

జి.విష్ణువర్ధన్‌బాబు, జె.జితేంద్రమోహన్, టి.శ్రీనివాస్‌రెడ్డి

ఎం.వరుణ్, ఎం.పవన్‌సాయి, జె.చంద్రశేఖర్

లే అవుట్ ప్లాన్‌పై సిఎం జగన్‌కు వివరిస్తున్న గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

లబ్ధిదారులతో ముఖ్యమంత్రి గ్రూపు ఫొటో

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు